

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 124 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 04-05-2026 | పేజీలు :12 | వెల :03/-


## ముంబయి తడబ్యాటు



## నీట్ ప్రశాంతం



ఏలూరు అర్బన్/తాడేపల్లి గూడెం రూరల్/తణుకు, మే 3 : దేశవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన 'నీట్' యూజీ 2026' ఉమ్మడి పశ్చిమ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఏలూరు జిల్లాలో మొత్తం 1680 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 1619 మంది హాజరయ్యారు. 61 మంది గైర్హాజరయ్యారని నీట్ సిటీ కోఆర్డినేటర్, గోపన్న పాలెంలోని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ భూర్ సింగ్ మీనా తెలిపారు.

## లోకేష్ కు వెంకయ్య నాయుడు ప్రశంసలు

- ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసించారు.
- ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు.
- మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు.
- తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో... వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు.
- మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని వెంకయ్యనాయుడు సూచించారు.
- రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.



## రైతు వారోత్సవాలు

ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నుంచి ఈనెల 9వ తేదీ వరకు రాష్ట్రంలో రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తాండూరు నుంచి శ్రీకారం: తుమ్మల.'టీజీ ఆర్గానిక్' యాప్‌ను ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు.




## ఏపీ గ్రామీణ మహిళలకు త్రోబాల్ శిక్షణ

దేశంలోనే అతి పెద్ద గ్రామీణ క్రీడా మహోత్సవం ఈశా గ్రామోత్సవం-2026 కోసం ముందస్తుగా ఏపీ, తెలంగాణలో 14 ఏళ్లు, అంతకంటే పైబడిన గ్రామీణ మహిళల కోసం ఉచిత త్రోబాల్ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఈశా ఫౌండేషన్ సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనే వారికి నిపుణుల మార్గదర్శకత్వంలో శిక్షణ, ఆసక్తికరమైన కార్యకలాపాలు, ప్రతిరోజూ అల్పాహారం అందిస్తారు.



## టీచర్లకు పదోన్నతులు-రూసో



అమరావతి, మే 3 : ఉపాధ్యాయులకు అన్ని కేడర్లలో పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త సంస్థ(రూసో) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రూసో చైర్మన్ సీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి వర్చువల్ సమావేశం నిర్వహించారు. టీచర్ల సమస్యలపై విడతల వారీగా వేసవిలో నిరసనలు చేపట్టాలని తీర్మానించారు. హైస్కూల్ ప్లస్‌లలో ఉన్న ఖాళీలను స్కూల్ అసిస్టెంట్లతో భర్తీ చేయాలని కోరారు. టీచర్లకు సీనియారిటీ జాబితా రూపొందించి, కౌన్సెలింగ్ ద్వారా ఒక్కరే టీచర్ ఉన్న పాఠశాలలకు బదిలీ చేయాలని ఏపీ టీచర్స్ గిల్డ్ డిమాండ్ చేసింది. గిల్డ్ ప్రతినిధులు బి.చిట్టిబాబు, ఎల్.కె.చిన్నప్ప, ప్రభాకర్‌రెడ్డి ఆదివారం ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. 33 డిమాండ్ల సాధన కోసం ఈనెల 11న కడప కలెక్టరేట్ వద్ద, 25న విశాఖపట్నం కలెక్టరేట్ వద్ద, జూన్ 8న గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.

## మిర్చి అదుర్స్

**మిర్చి సాగు ఈ ఏడాది రైతులకు లాభాల పంట పండించింది. ఆశించిన దిగుబడి, గిట్టుబాటు ధరల లభించడంతో ఆర్థికంగా కలిసొచ్చింది. ఆశించిన దిగుబడి.. గిట్టుబాటు ధర. మిర్చి సాగు ఈ ఏడాది రైతులకు లాభాల పంట పండించింది. ఆశించిన దిగుబడి, గిట్టుబాటు ధరల లభించడంతో ఆర్థికంగా కలిసొచ్చింది. ప్రస్తుతం క్వింటా మిర్చి ధర రూ.21 వేల నుంచి రూ.25 వేల వరకు పలుకుతోంది.**



## కోసిగిలో కుక్కల బెడద



మండల కేంద్రమైన కోసిగిలో వీధి కుక్కలు స్వైర్య విహారం చేస్తున్నాయి. ఎప్పుడు ఎటువైపు నుంచి కుక్కలు దాడి చేస్తాయో తెలియక ప్రయాణికులు, పాదచారులు వణికిపోతున్నారు. స్టేట్ బ్యాంకు ప్రధాన రోడ్డుపై రాత్రివేళల్లో కుక్కల గుంపు. ఒక్క నెలలోనే 140 మందిపై దాడి గత నెల రోజుల్లోనే సుమారు 120 నుంచి 140 మంది కుక్కకాటుకు గురై ఆసుపత్రి పాలయ్యారని వైద్యులు పేర్కొంటున్నారు.

## అమరావతి రాష్ట్ర సంపద



అమరావతి రాజధాని మాత్రమే కాదని, రాష్ట్ర ప్రజల సంపద అని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్దా వెంకన్న అన్నారు. విజయవాడలోని తన కార్యాలయంలో విలేకరులతో అభివృద్ధిని ఓర్వలేకే వైసీపీ విమర్శలు.సీఎం చంద్రబాబుపై నమ్మకంతో కూటమికి ప్రజలు అధికారం ఇచ్చారని, ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. అమరావతిలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, అది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## వైద్యం బాదుడు

**ఆరోగ్యం బాగున్నంత వరకూ అంతా ఓకే! అనారోగ్యం పాలై ఆస్పత్రికి వెళ్తే మాత్రం.. చికిత్స కోసం ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులుదేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయని తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా భారీగా పెరిగిన ఆస్పత్రి ఖర్చులు.**




## అనకాపల్లి నుంచి మరో రెండు కొత్త రైళ్లు

అనకాపల్లి నుంచి తిరుపతి, మహారాష్ట్రలోని సోలాపూర్‌కు వారం రోజుల్లో ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి వస్తామని అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ అయిన సీఎం రమేశ్ ప్రకటించారు. అనకాపల్లి నుంచి తెలంగాణలోని చర్లపల్లి (సికింద్రాబాద్ శివారు) మధ్య ప్రవేశపెట్టిన వారాంతపు ప్రత్యేక రైలును (నంబరు 17046) ఆయన ఆదివారం సాయంత్రం ఒకటో నంబరు ప్లాట్‌ఫారం నుంచి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రమేశ్ మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లా నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతికి నిత్యం వందలాది మంది వెళుతుంటారని, రైల్వే స్టాండింగ్ బోర్డు ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ నెల 8వ తేదీ నుంచి వీక్లీ సర్వీసును అందుబాటులోకి వచ్చేలా కృషి చేసినట్టు చెప్పారు. కర్ణాటకలోని కలబుర్గి, మహారాష్ట్రలోని సోలాపూర్, చుట్టుపక్కల ప్రాంతాలకు రాకపోకల సాగించే వారికోసం అనకాపల్లి-సోలాపూర్ వీక్లీ ప్రత్యేక రైలు కూడా వారి రోజుల్లో అందుబాటులోకి వస్తుందని



తెలిపారు. హైదరాబాద్ వెళ్లిరావడానికి ఈ రైలు ఎంతో సౌకర్యవంతంగా వుంటుందని పలువురు ప్రయాణికులు చెప్పారు. ఈ రైలులో సెకండ్ ఏసీ బోగీలు మూడు, థర్డ్ ఏసీ బోగీలు ఐదు, స్లీపర్ క్లాస్ బోగీలు 10, మహిళలు, దివ్యాంగులకు రెండు బోగీలు ఉన్నాయి. ఈ రైలులో సెకండ్ ఏసీ బోగీలు మూడు, థర్డ్ ఏసీ బోగీలు ఐదు, స్లీపర్ క్లాస్ బోగీలు 10, మహిళలు, దివ్యాంగులకు రెండు బోగీలు ఉన్నాయి.

## జగన్‌ది గొడ్డలి పార్టీ కాక మరేంటి



ఒక్క అవకాశ మంటూ అధికారంలోకి వచ్చి గొడ్డలి సంస్కృతిని పెంచి పోషించినందుకే ప్రజలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని 11 సీట్లకు పరిమితం చేశారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ ఎద్దేవా చేశారు. జగన్ పార్టీ గొడ్డలి పార్టీ కాక మరేమవుతుందని ప్రశ్నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో నసీర్ అహ్మద్ మాట్లాడుతూ తమది గొడ్డలి పార్టీ కాదని మాజీ మంత్రి విడదల రజని చెప్పడం హాస్యాస్పదమన్నారు.సొంత బాబాయ్‌ని గొడ్డలితో నరికి చంపిన చరిత్ర కలిగిన వైసీపీని గొడ్డలిపార్టీ అనక మరేమంటారని ప్రశ్నించారు.కన్నవాళ్లను బజారుకు ఈడ్చి, అడ్డు వచ్చిన వారిని అంతమొందించే మనస్తత్వం జగన్‌దని ఆరోపించారు. పరిటాల రవి నుంచి వివేకా హత్య వరకు రక్త చరిత్రను జగన్ కొనసాగిస్తున్నాడన్నారు. పరిటాల రవి, వివేకా హత్య కేసుల్లో సాక్షులను సైతం అంతమొందిన చరిత్ర అతనిదని విమర్శించారు.

## మక్కకు 'అక్రమ టెండర్'

**ప్రభుత్వం వద్ద ఉన్న మొక్కజొన్నలను విక్రయించేందుకు పిలిచిన టెండర్లపై అక్రమార్కుల కన్ను పడింది. గతంలో ధాన్యం టెండర్లను శాసించి రూ.4 వేల కోట్ల కేంద్రీయ భండార్, న్యాకాఫ్ ఏజెన్సీల బిడ్లను తిరస్కరించిన మార్క్‌ఫెడ్.**



## కిలో వెండి నాగ పడగ విరాళం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 3 :**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయానికి భారీ స్థాయిలో భక్తులు విరాళాన్ని అందజేశారు. నంద్యాల జిల్లా మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన కీర్తిశేషులు మలికిరెడ్డి వెంకట శివారెడ్డి జ్ఞాపకార్థం, వారి సతీమణి శివ భాస్కరమ్మతోపాటు వారి కుమారులు కోడళ్లు మలికిరెడ్డి గోపాల్ రెడ్డి,లక్ష్మీదేవి, మలికిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉషా లక్ష్మి, ఆదివారం ఓంకార పుణ్యక్షేత్రానికి చేరుకున్నారు. కిలో 211 గ్రాముల వెండి నాగ పడగను స్వామివారికి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా నాగ పడగను లింగేశ్వరుడికి అలంకరించారు. నాగ పడగలంకరణతో లింగేశ్వరుడు ప్రత్యేక ఆకర్షణగా దర్శనమిచ్చాడు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలను చేపట్టారు. విరాళం ఇచ్చిన భక్తులందరికీ ఆలయం తరుపున తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తో పాటు అర్చకులు సురేష్ పాల్గొన్నారు.

## కణిక ఈ వారం జన్మనిచ్చిన తల్లికి ఓ లేఖ విజేతలు

**హైదరాబాద్, మే 3**




కణిక సాహిత్యం సామాజిక సేవ-విద్యారంగ వేదిక, వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి రమాదేవి కులకర్ణి, ఆధ్వర్యంలో ప్రతి వారం నిర్వహించే కవితల పోటీలో నిర్వాహకులు సాయి స్రవంతి జాదవ్, దేవులపల్లి రమేశ్, ఈ వారం మగువా.. ఓ మగువా! "జన్మనిచ్చిన తల్లికి ఓలేఖ" అనే అంశంపై నిర్వహించిన కవితా పోటీలో ప్రథమ స్థానంలో చంద్రకళ దీకొండ, ద్వితీయ స్థానంలో లక్ష్మీ పద్మజ దుగ్గరాజు, తృతీయ స్థానంలో కానుకొలను వెంకట సుబ్రహ్మణ్య రావు, వలిపే రామ్ చేతన్,ఈవారం విజేతలుగా నిలిచారని ప్రముఖ రచయిత్రి మోటివేషన్ స్పీకర్, రమాదేవి కులకర్ణి పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ..తెలుగు సాహిత్యం, తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి బాధ్యతని అన్నారు. మా సంస్థ నుండి విద్యాపరంగా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు, సేవలందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య నీలిమ, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టు శ్రీ మళమాల్లేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**ప్రత్యేక పూజలు, అన్నదానం**





**హోళగుంద పల్లె వెలుగు మే 03**

ఆదివారం సందర్భంగా దేవరగట్టు శ్రీ మళమాల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామున నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, బిల్వ అర్చన, బండారు అర్చనలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ అర్చన, ఆకు పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామి ఈ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా చిన్నారులు కుంకుమ, బండారు మెట్టు మెట్టుకు అట్టిస్తూ గిరి పైకి ఎక్కి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదానం ఏర్పాటు చేసి సేవ చేశారు. మొత్తం మీద ఆదివారం రోజున దేవరగట్టు ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి భక్తి భావాన్ని మరింత పెంచింది.

# కార్మిక చట్టాల పరిరక్షణకై ఉద్యమిద్దాం -ఐ ఎఫ్ టి యు పిలుపు

**నంద్యాల ప్రతినిధి. మే 03 (పల్లె వెలుగు ):**

140వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాల సందర్భంగా ఆదివారం ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో జండా ఆష్కరణ జరిగింది నంద్యాల మడలం పోలూరు గ్రామంలో ఐ ఎఫ్ టి యుజల్లా సహాయ కార్యదర్శి శ్రీ ఎం శంకర్ పతాకావిష్కరణ చేశారు.ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలం పోరాటాలు చేసి ఉంచుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ని మోడీ ప్రభుత్వం సంస్కరణల పేరిట నాలుగు లేబర్ కోర్స్ ని అమలు చేస్తూ కార్మికులను పరిశ్రమల యజమానులకు కట్టు బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని ఆరోపించారు ప్రభుత్వం వడా కార్పోరేట్ కంపెనీలకు కట్టబెడుతూ ప్రకృతి వనరులను ప్రభుత్వ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పచెప్పు ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.8 గంటల పని విధానా న్ని అమలు చేయాలని కనీస వేతనం 30 వేల రూపాయలు అమలు చేయాలని భవన మరియు ఇతర నిర్మాణ సంఘ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని పెట్రోల్ డీజిల్ మరియు వంటగ్యాస్ ధరలను నియంత్రించాలని నిత్యావసర సరోకుల ధరలను నియంత్రించాలని అలాగే రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కుల పరిరక్షణకై మేడే పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా




కోశాధికారి ఎస్ చౌడప్ప ప్రగతిశీల ప్రయాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా కార్యదర్శి ఏ రాంబాబు ఐ ఎఫ్ టి యు నంద్యాల డివిజన్ కార్యదర్శి డి ఫరూక్ ఏ ఐ ఏఎంఎస్ నాయకులు అల్లా బకాష్ సోమన్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అబ్దుల్లా హుస్సేన్ భాష మోహన్ యా కోబు వెంకటేశ్వర్లు సుబ్బడు తదితరులు పాల్గొన్నారు.

# డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ ప్రోగ్రాం







**-వ్యవసాయ విస్తరణ సంస్కరణలపై విశదీకరణ**

**నంద్యాల ప్రతినిధి. మే 03 (పల్లె వెలుగు ):**

నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం లో డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ ప్రోగ్రాం 12వ తరగతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సమితి ఆధ్వర్యంలో కర్నూలు మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమానికి ఫెసిలిటేటర్‌గా ఎన్. రామరాజు వ్యవహరించారు. ముఖ్య వక్తగా ఆర్. భార్గవి , అసిస్టెంట్ ప్రొఫెసర్ హాజరై, "వ్యవసాయ విస్తరణ సంస్కరణలు అంశంపై సమగ్రంగా అవగాహన కల్పించారు.ఆమె ప్రసంగంలో వ్యవసాయ విస్తరణ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులు, ఆధునిక సాంకేతికతల ప్రాముఖ్యత, రైతులకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన సేవలను అందించడంలో విస్తరణ సంస్కరణల పాత్రను వివరించారు. ముఖ్యంగా అగ్రికల్చరల్ టెక్నాలజీ మనాజ్మేంట్ ఏజెన్సీ ద్వారా అమలు అవుతున్న కార్యక్రమాలు, రైతు సమూహాల బలోపేతం, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, రైతు సలహా సేవల మెరుగుదల వంటి అంశాలను విపులంగా చర్చించారు.అదేవిధంగా పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాల ప్రాధాన్యతను వివరించి, వ్యవసాయ ఇన్‌పుట్ డీలర్ల పాత్రను స్పష్టంగా తెలియజేశారు. రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్లు మరియు సాంకేతిక సలహాలు అందించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచవచ్చని ఆమె సూచించారు.ఈ సందర్భంగా రైతులు, శాస్త్రవేత్తలు మరియు విస్తరణ సిబ్బంది మధ్య సమన్వయం బలోపేతం చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.డిజిటల్ వ్యవసాయ సేవలు, మొబైల్ ఆధారిత సలహా వ్యవస్థలు, ఫీల్డ్ డెమోన్స్ట్రేషన్ల ప్రాముఖ్యతను కూడా వివరించారు.ఈ తరగతిలో పాల్గొన్న దేసి శిక్షణార్థులు చురుకుగా పాల్గొని, వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ ద్వారా వ్యవసాయ విస్తరణలో జరుగుతున్న సంస్కరణలపై వారికి సమగ్ర అవగాహన లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించడంలో ఫెసిలిటేటర్ ఎన్. రామరాజు మరియు సంబంధిత అధికారులు కీలక పాత్ర పోషించారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు రైతులకు నాణ్యమైన సేవలు అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**-మంత్రాలయం మండల సమితి ఆధ్వర్యంలో**

**మంత్రాలయం. మే 03 (పల్లె వెలుగు ):**

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గ కేంద్రం లో ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం ఆవరణంలో అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మంత్రాలయం మండల సమితి ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ అరుణ పతాకాన్ని ఎగరవేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల సమితి నాయకులు మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దడం లో యువత పాత్ర కీలకమైనది, మన భారతదేశ స్వాతంత్ర పోరాటానికి మహత్తర చరిత్ర ఉంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో భారత యువత అపార త్యాగాలు చేసింది. భారత దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజు గురు, అల్లూరి సీతారామరాజు, లాంటి అమరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని 1959 మే 3వ తేదీన అఖిలభారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) గా ఆవిర్భవించింది. దేశానికి వెన్నెముక యువత, దేశ భవిష్యత్తు కోసం 67 ఏళ్లుగా అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంస్థ ఏఐవైఎఫ్, ప్రతి వయోజనులకి 18 సంవత్సరాలకు ఓటు హక్కు కావాలని పోరాడిన ఘనత, కార్పొరేట్ సంస్థలలో రిజర్వేషన్ల కోసం పోరాడిన ఘనత ఏఐవైఎఫ్ ది, యువతకు విద్య, వైద్య ,ఉపాధి రంగాలలో అవకాశాల కోసం, భారతదేశంలో క్యాన్సర్, ఎయిడ్స్ కంటే అతివేగంగా వ్యాప్తి చెందిన మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన ఘనత ఏఐవైఎఫ్ ది అని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మంత్రాలయం మండల కార్యదర్శి ఎం, రాజు, ఉపాధ్యక్షుడు ఎం .విజయ్, సహాయ కార్యదర్శి చిన్నరాజు, పట్టణ కార్యదర్శి రాహుల్, చట్నాహల్లి శాఖ కార్యదర్శి నవీన్ కుమార్, కళ్ళు దేవ కుంట శాఖ కార్యదర్శి ప్రభాకర్, పట్టణ నాయకులు మనోజ్ , అజయ్, ఫణీంద్ర, అనిల్, రిషి లు పాల్గొన్నారు.

# ఈ నెల 04న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ఈ నెల 04వ తేదీ (సోమవారం)న ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందన్నారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా, ఎవవనిశీయిఎ.ఖజూ.న్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో కూడా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు. అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి



వేదికకు తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం








**వెలుగోడు. మే 03 (పల్లె వెలుగు ):**

వెలుగోడు లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగ వాసవి క్లబ్ వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణానికి చెందిన నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్,స్త్రీ ప్రసూతి మరియు సంతాన సాఫల్య నిపుణులు డాక్టర్ నెరవాటి అరుణకుమారి , అలాగే కంటి వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ కుసుమ కుమారి , డాక్టర్ సుధాకర్ తదితరులు ఉచితంగా వైద్య సేవలు అందించారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 300 మంది కి పైగ వైద్య సేవ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు,గ్రామ పెద్దలు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై ధరల భారాలు మోపుతూ-కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వన్నికి తగిన గుణపాఠం తప్పదు







**-సీపీయం పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్**

**డోన్. మే 03 (పల్లె వెలుగు ) :**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరను అమాంతంగా 993 రూపాయలు పెంచి జనం మాడు పగలగొట్టిందని సీపీయం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నక్కిశ్రీకాంత్, మాణిక్యం శెట్టి, నాగ మద్దయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు మాయ మాటలు చెప్పుతూ అమాంతంగా తరలి పెంచుతూ పేదలపై గుడిబండ మోపుతున్నారు.ఫిబ్రవరి తరువాత మార్చి ఒకటిన రూ.144, ఏప్రిల్ 1న 200 రూపాయలు పెంచిన సర్కారు ఇప్పుడు మే ఒకటిన ఒకేసారి 993 రూపాయలు పెంచడం అమానుషం. వాణిజ్య సిలిండర్ ధర 3,071 కి పెరిగింది. 48% పెంపు అత్యంత దారుణమైనది అని వారన్నారు. ఈ పెంపుదల వాణిజ్య సిలిండర్ మీదలే మనకేం పరవాలేదు అని ఈ దేశంలో ఏ ఒక్క పౌరుడు అనుకున్నా పప్పులో కాలేసినట్టే! ఈరోజు వాణిజ్య సిలిండర్ ధర పెంచిన ప్రభుత్వం రేపు గృహ వినియోగదారులకు వంట గ్యాస్ ధరను అలాగే పిఎన్‌జి ధరను కూడా పెంచవచ్చు. అంతకుమించి పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి ధరలను మరింతగా పెంచే ప్రమాదం ఉంది. పర్యవసానంగా ప్రయాణాల మొదలు సరుకు రవాణా కూడా భారమవుతుంది. నిత్యావసర సరుకులన్నిటి ధరలు పెరగక తప్పదు. వెరసి నెలకు ఒక్కో కుటుంబానికి వేల రూపాయల అదనపు భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దుర్నిర్ణయాల మూలంగా ప్రజాజీవనం అతలాకుతలం అవుతుందన్ని వారు ఆవేదన వ్యక్తంచేశారు.వాణిజ్య సిలిండర్ ధర పెంపు కొన్ని పారిశ్రామికోత్పత్తుల ధరలు పెరగడానికి దారితీస్తుంది. అంతకుమించి రోడ్డు పక్కన పెట్టుకునే తోపుడు బండ్లు మొదలుకొని బహుళ అంతస్తుల రెస్టారెంట్ల లోనూ తినుబండారాల ధరలు పెరగక తప్పదు. అది రోజువారి కూలి చేసుకునే అసంఘటిత కార్మికులు, చిరుద్యోగాలు చేసుకునే బ్యాచిలర్లు కొంతమంది విద్యార్థులకు పెను భారం అవుతుంది అన్నారు. దేశంలో మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు ఎటువంటి ధరలు పెంచబోమని ప్రతిరోజు అనేక సందర్భాలలో ఉదర గొట్టిన ప్రధాని నరేంద్ర మోడీ హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రజలకు మాయమాటలు చెప్పిన కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఎన్నికల్లో అయిపోయిన తర్వాత ప్రజలపై బారాలు మోపే విధంగా చిన్నపాటి చిరు వ్యాపారులు రోడ్డున పడే దుస్థితి తీసుకువచ్చేందుకు గ్యాస్ ధరలు పెంచడమే అవుతుందని వారన్నారు కేంద్ర ప్రభుత్వం తానా అంటే తందానా అంటూ రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోపుతున్న బారాలపై ఒక మాట కూడా మాట్లాడకుండా కేంద్ర ప్రభుత్వానికి భజన చేయడం చాలా దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ భజన మానకుంటే రాబోయేటువంటి కాలంలో చంద్రబాబుకు తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చిన్న రహిమాన్,షమీం బేగం,నక్కి హరి,ప్రభాకర్,బిబి, శ్రీనివాసులు,వెంకటేష్,మదన గోపాల్,రాజు,సుంకన్న, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు

**నిజం వైపు -అక్షరపు అడుగు**

**పల్లె వెలుగు :**



చీకటిని పారద్రోలే సూర్య కిరణంలా.. అబద్ధపు తెరలను తొలగిస్తూ, నికార్సైన అక్షరమే ఆయుధమైన నీ కలం..నీ వెన్నంటు ఉండే నిజమైన బలం! నిశ్శబ్దాన్ని ఛేదించే నిర్భయ గళం,అక్షర సత్యాలతో ప్రతినిత్యం ప్రకాశించే..కళ్ళ ముందు కదిలే ఉషోదయ కిరణం, కలమే బలమైన వార్తా కిశోరం! ప్రశ్నల సుడిగుండంలో ఈదుతున్నావు,లోకం నిద్రపోతున్న వేళ..నిజం కోసం నువ్వు నిరీక్షిస్తున్నావు,లోకానికి వెలుగు పంచేందుకు ఉదయిస్తున్నావు!రక్తం సిరాగా మారి కాగితంపై చిందినా.. ఆత్మస్థైర్యాన్ని ఆయుధంగా మలిచి,నిజాన్ని నిర్భయంగా లోకానికి అందించేందుకు..చేతి కలం బలంతో ముందుకు సాగుతున్నావు!బెదిరింపుల సెగలు నీ గుండెను తాకినా..వెనకడుగు వేయని నీ సంకల్పమే,ప్రగతి రథచక్రంలో ప్రధాన భూమికగా..ప్రజాస్వామ్యానికి రక్షణ కవచంగా నిలిచావు!రాసే ప్రతి అక్షరం సమాజానికి మేల్కొల్పు,సామాన్యుడి ఆశలకు ఒక రూపకల్పన..నువ్వు వేసే ప్రతి అడుగు వారికి గొడుగులా..అన్యాయాన్ని ఎదిరించే కలం నీదొక్కడిదే కదా!స్వేచ్ఛా వాయువుల కోసం నిత్యం శ్రమించే..ఓ అక్షర యోధుడా! మాటల తూటాలు పేల్చే సైనికుడా!సత్యం నీ చిరునామా, ధైర్యం నీ ఊపిరి..సమాజానికి తోడుగా, ప్రజాపక్షాన వారధిగా నిలవాలి! **కొప్పుల ప్రసాద్ నంద్యాల .**

# బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం




**పాణ్యం మార్చి 3 పల్లె వెలుగు :**

బాల్యమిత్రుడు ఆదినారాయణ కుటుంబానికి తోటి స్నేహితులు ఆదివారం రూ 1,31,000 నగదును అతని భార్య రాధమ్మ కు అందజేయడం జరిగినది. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ బిసి సున్నిపెంట 1997-1998 బ్యాచ్ కు చెందిన ఆదినారాయణ అనారోగ్యంతో మరణించడం వలన తోటి స్నేహితులు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం కోసం తమ వంతు రూ 1,31,000 నగదును అతని భార్య కు అందజేయడం జరిగినది. భవిష్యత్తులో ఏదైనా అవసరమైతే మా వంతు సహాయం చేస్తామని ఆమెకు వారు భరోసాన్నిచ్చారు. వారు చేసిన సహాయానికి ఆమె ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో అప్సర్ భాష, పరమేష్, మధు, బాలకృష్ణ, హరి ,రాజు, వీరయ్య, ఈశ్వరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దుమారం రేపుతున్న ధ్రువీకరణ పత్రం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 3:**

నిబంధనలకు విరుద్ధంగా నివాసం ఉంటున్న ఓ ఇంటిని ఖాళీ స్థలంగా నిర్ణయిస్తూ ఓ వి ఆర్ ఓ ఇచ్చిన ధ్రువీకరణ పత్రం ప్రస్తుతం దుమారం రేపుతూ ఉంది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే... బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో రమీజాబీ అనే మహిళా వృద్ధురాలికి సెంటు స్థలంలో ఇల్లు ఉంది. తనకు సంబంధించిన ఇంటిని తన కూతురుకు రిజిస్టర్ చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకు అధికారుల నుండి ధృవీకరణ పత్రం మంజూరు కావాల్సి ఉంటుంది. ధ్రువీ కరణ పత్రాలను పంచాయతీ కార్యదర్శులు ఇవ్వరాదని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వీఆర్‌ఏ నివాసం ఉంటున్న స్థలాన్ని ఖాళీ స్థలంగా సృష్టించి విఆర్‌ఓ చేత సంతకం చేయించాడని తెలుస్తోంది. ఈ తతంగం వెనుక గ్రామ రెవెన్యూ సహాయకుడి హస్తం ఉంటుందని ఆరోపిస్తున్నారు. అయితే ఈ స్థలం తమకు భాగము ఉందని వృద్ధురాలి కుమారులు మనవళ్లు ఆరోపిస్తున్నారు. దీనిపై గ్రామ రెవెన్యూ కార్యదర్శి ఈశ్వర్ను వివరణ కోరితే వీఆర్‌ఏ చంద్ర తన వద్దకు వచ్చి ధ్రువీకరణ పత్రం తీసుకొని వెళ్ళాడు అని చెబుతున్నారు. ఈ సంఘటన ద్వారా గ్రామంలో వీఆర్‌ఏ కుటుంబ సభ్యుల మధ్య లేనిపోని ఘర్షణల ను సృష్టించాడని దీనిపై ఆర్డిఓ మండల తాసిల్దార్ చర్యలు తీసుకోవాలని బంధువులు కోరుతున్నారు.

## ఘనంగా 16 రోజుల పండుగ





**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండల కేంద్రం రుద్రవరంలో 16 రోజుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. గత నెల 20,21 తేదీలలో పెద్దమ్మ జాతర నిర్వహించారు. జాతర నిర్వహించి 16 రోజులు అవుతున్న సందర్భంగా గ్రామ పెద్దలు సాంప్రదాయ ప్రకారము పెద్దమ్మ దగ్గర ఘనంగా పూజలు నిర్వహించి అంబలి తో గ్రామంలోని నలుదిక్కుల చల్లదనం చేసి పెద్దమ్మ జాతర కు ముగింపు పలికారు. గత నెలలో పెద్దమ్మ జాతర సందర్భంగా ముడుపు కట్టి గ్రామంలో ఎటువంటి శుభకార్యాలు మాంసాహారాలు తినకుండా ఉండాలని నిర్ణయించారు. 16 రోజుల పండుగ అనంతరం గ్రామంలో శుభకార్యాలు చేసుకోవచ్చన్నారు. అలాగే మాంసాహారాలు తినవచ్చని పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు ప్రజలు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మంగళ, శుక్రవార,ఆదివారాలు అమ్మపెద్దమ్మకు పూజలు

**ప్రత్యేక అలంకరణలో మూల పెద్దమ్మ**



**దొర్నిపాడు మే 4 పల్లె వెలుగు న్యూస్**

మండలంలోని డబ్ల్యూగోవిందిన్నె గ్రామంలో వెలసిన మూల పెద్దమ్మ అమ్మవారికి మంగళవారం శుక్రవారం,ఆదివారం ప్రత్యేక అమ్మ మూల పెద్దమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామునుంచే మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. గాజులు, నిమ్మకాయలు, చీరలు, పిండివంటలు అమ్మవారికి మొక్కుగా చెల్లించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు బోయ మధు భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పెద్దకొట్టాల గ్రామంలో బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) ఒక వరమని రాష్ట్ర మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల మండలం, పెద్దకొట్టాల గ్రామానికి చెందిన అనుపు రెడ్డి ప్రభావతి అనారోగ్య కారణాలతో చికిత్స పొంది, ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారని . ప్రభుత్వం నుండి మంజూరైన ఈ సహాయక చెక్కును మంత్రి ఫరూక్ ఆదివారం స్వయంగా లబ్ధిదారుల నివాసానికే వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ప్రోటోకాల్ కంటే బాధ్యత ముఖ్యం అన్నట్టుగా, మంత్రి ఫరూక్ స్వయంగా లబ్ధిదారురాల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ వైద్య ఖర్చుల భారం వల్ల ఏ పేద కుటుంబం ఇబ్బంది పడకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని భరోసా ఇచ్చారు. నేరుగా మంత్రి ఫరూక్ గారే తమ ఇంటికి వచ్చి చెక్కును అందజేయడంపై ప్రభావతి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు మంత్రి ఫరూక్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివనాగిరెడ్డి , పగిడేల ప్రేమనాథ్ రెడ్డి (పిఎసిఎస్ చైర్మన్), నాలి రాజేష్ యాదవ్ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కొట్టాల గ్రామంలో ఘనంగా పరిశుద్ధ జేసునామ దేవాలయ శతాబ్ది ఉత్సవాలు







**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.**

**నంద్యాల బ్యూరో. మే 03 (పల్లె వెలుగు ):**

నంద్యాల జిల్లాలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో వెలసిన పరిశుద్ధ జేసునామ దేవాలయ శతాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ చర్చి నిర్మించి వంద ఏళ్లు పూర్తి కావడంతో గ్రామస్తులు, క్రైస్తవ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు మరియు వేడుకలను నిర్వహించారు.ఈ చారిత్రాత్మక వేడుకలకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శిల్పా రవి రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ దేవాలయం గ్రామ ప్రజలకు ఎంతో ఆత్మీయమైనదని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. చర్చి పెద్దలను, గ్రామ ప్రజలను కలిసి ఆయన శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిల్పా రవి రెడ్డి వెంట వైసీపీ నేతలు పలువురు స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షలు







**పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**

**కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహణ.**

**1434 మందికి పరీక్ష.. 36 మంది గైర్హాజరు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో నిర్వహించిన నీట్ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, పీఎస్సీ & కెవీఎస్సీ డిగ్రీ కాలేజ్, ఎస్‌వైవిసీపీ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, బస్టాండ్ సమీపంలోని గవర్నమెంట్ హైస్కూల్‌లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మొత్తం 5 నీట్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిలో 4 కేంద్రాలను స్వయంగా తనిఖీ చేసిన కలెక్టర్ పరీక్ష నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిటీ కోఆర్డినేటర్ టి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 1,434 మంది అభ్యర్థులకు పరీక్ష కేటాయించగా, అందులో 36 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించగా, పి.డబ్ల్యు.డి అభ్యర్థులకు అదనంగా ఒక గంట సమయం (సాయంత్రం 6.00 గంటల వరకు) కేటాయించినట్లు వివరించారు. మాల్ ప్రాక్టీస్‌కు ఎలాంటి అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలీస్ బందోబస్తు మరియు ఇంటెలిజెన్స్ విభాగాల సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పరీక్ష అనంతరం ఆన్సర్ షీట్లను భద్రతా నిబంధనల ప్రకారం పోస్టాఫీస్ ద్వారా పంపించే చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

# నంద్యాల ఆర్టీసీ బస్ స్టేషన్‌పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ









**అపరిశుభ్రతపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి.**

**టాయిలెట్ల నిర్వహణ, ఫ్యాన్ల పనితీరుపై ఆక్షేపణ.**

**లోపాల సవరణకు వారం రోజుల గడువు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన రవాణా సౌకర్యాలు అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం నంద్యాల జిల్లాలో ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి నంద్యాల ఏపీఎస్ఆర్టిసి బస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్‌లో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణం, టాయిలెట్ల నిర్వహణలో నిర్లక్ష్యం, అలాగే ఫ్యాన్లు సరిగా పనిచేయకపోవడం వంటి అంశాలపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా శుభ్రత, సౌకర్యాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. గుర్తించిన లోపాలను వెంటనే సరిచేయాలని ఆదేశిస్తూ, ఇందుకు వారం రోజుల గడువు విధించారు. నిర్దేశించిన గడువులో మార్పులు కనిపించకపోతే సంబంధిత డిపో మేనేజర్ (డి ఎం)పై కఠిన చర్యలు తప్పవన్నారు. తనిఖీ సందర్భంగా బస్ స్టేషన్ పరిధిలోని ప్రతి దుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. డ్రైవర్లు, కండక్టర్లతో మాట్లాడి వారి విధుల నిర్వహణపై సమాచారం తెలుసుకున్నారు. అలాగే ప్రయాణికులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, 'స్త్రీ శక్తి' కార్యక్రమం కింద విధులు నిర్వహిస్తున్న మహిళా కండక్టర్లను కలెక్టర్ అభినందిస్తూ, వారి సేవలను ప్రశంసించారు. మహిళల భాగస్వామ్యం రవాణా రంగంలో మరింత పెరగాలని ఆకాంక్షించారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా కట్టు దిట్టమైన చర్యలు :

## కమిషనర్ చల్లా ఓబులేసు





జూలై వరకు సరిపడేంత 3.64 టీఎంసీల నీటి నిల్వ

ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలి

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఆదివారం ఆయన సుంకేసుల జలాశయం, మునగాలపాడు నీటి శుద్ధి కేంద్రం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. జలవనుల శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, నీటి సరఫరాను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. నీటి శుద్ధి కేంద్రాల్లో నీటి శుద్ధి ప్రక్రియ నిర్విరామంగా కొనసాగాల్సి ఉన్నందున మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం పనికిరాదని సూచించారు. శుద్ధి కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడేలా చూడాలని, ఇంజనీరింగ్ అధికారులు ప్రతిరోజు సందర్శనలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా మూడు వేర్వేరు ప్రాజెక్టుల్లో మొత్తం 3.64 టీఎంసీల నీటిని నిల్వ చేసినట్లు వెల్లడించారు. 0.16 టీఎంసీల నీటితో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిండుగా ఉందని, సుంకేసుల జలాశయంలో 1.2 టీఎంసీల నీటి నిల్వ ఉందన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు నుండి 2.28 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. కాబట్టి జూలై నెలాఖరు వరకు సరిపడా నీరు అందుబాటులో ఉంటుందని, ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బేతంచర్ల లో ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (మే 3) :--**



బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయ ఆవరణంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు మధు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు భార్గవ్.యన్న హాజరై ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ.....స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో యువజనుల హక్కులకోసం పోరాడి, అసువులు బాసిన అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) యువతకు విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ, దేశం కోసం ప్రాణ తర్పణం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, ఆశయ సాధన స్ఫూర్తితో 1959 మే 3వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో ఏఐవైఎఫ్ ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు యువజన, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సమరశీల ఉద్యమాలను నిర్వహించిదని, 18 సంవత్సరాలు వచ్చిన యువతీ యువకులు అందరికీ ఓటు హక్కు కల్పించడం కోసం పోరాటం నిర్వహించి ఏఐవైఎఫ్ విజయం సాధించిందన్నారు, దేశంలో ఎంతో నైపుణ్యం కలిగిన యువతీ యువకులు ఉన్నప్పటికీ వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా, దేశ అభివృద్ధికి, ఉత్పత్తి రంగంలో యువతను జోక్యం చేసుకోకుండా పాలకులు అడుగడుగున యువతకు ఆటంకం కలిగించడమే, నేడు భారతదేశం ఉన్న దుస్థితికి కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు దేశంలో వైద్య రంగాన్ని జాతీయం చేయాలని, ప్రజలకు వైద్యం ఉచితంగా అందించాలని, ఏఐవైఎఫ్ ఎన్నో పోరాటాలు నిర్వహించింది అన్నారు, దేశ ప్రజలందరూ తమ రక్త మాంసాలతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం కారుచౌకగా అమ్మడంతో, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నవి కూడా ఊడిపోవడంతో దేశంలోని యువత పెద్ద ఎత్తున నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, ప్రతిసంవత్సరం డిఎస్సి నిర్వహించి, అన్ని రకాల శాఖలలో ఖాళీలను పూర్తి చేయాలన్నారు ఏఐవైఎఫ్ లక్ష్యాల సాధన కోసం నేటి యువత భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, ఏఐవైఎఫ్ నాయకులు ప్రసాద్, అస్లామ్, రాముడు, ఇద్రుస్, షెక్షావలి, సుబ్బయ్య, వంశీ, శ్రీను, ఆయన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా 'నీట్' –97.54 శాతం హాజరు





పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేసిన ఇన్ఛార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్

16 కేంద్రాల్లో 4,807 మంది విద్యార్థుల హాజరు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లా వ్యాప్తంగా నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ ఆదివారం అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ముగిసింది. పరీక్షల నిర్వహణ తీరును జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ నూరుల్ ఖమర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. కర్నూలు నగరంలోని న్యూ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ (మైనార్టీస్), ఉర్దూ పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ టౌన్ మోడల్ ఉన్నత పాఠశాల, కె.వి.ఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల, ఇందిరా గాంధీ మెమోరియల్ స్కూల్, రాయలసీమ యూనివర్సిటీ, పి.ఎం.శ్రీ కేంద్రీయ విద్యాలయ మరియు ప్రభుత్వ పురుషుల కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు: ఈ సందర్భంగా ఇన్ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నీట్ పరీక్షల కోసం మొత్తం 16 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 4,928 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 4,807 మంది (97.54 శాతం) హాజరయ్యారని, 121 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. నిబంధనల మేరకు బయోమెట్రిక్ నమోదు, హాల్ టికెట్ తనిఖీలు చేపట్టామని, అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. అధికారుల సమన్వయం భేష్: ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సహాయం మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. పరీక్షా ప్రక్రియను విజయవంతం చేసిన విద్యాశాఖ, పోలీస్ మరియు ఇతర శాఖల అధికారుల సమన్వయాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు కర్నూలు నగరపాలక లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ఉదయం 9:30 గంటల నుంచే నిర్వహణ

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పిజిఆర్‌యస్) కార్యక్రమ నిర్వహణ వేళలు మార్చినట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇకపై ఈ కార్యక్రమం ఉదయం 09:30 గంటలకే ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని చెప్పారు. కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు. ప్రతి ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారులకు పంపించి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు.

## ప్రేమ నిరాకరించిందని యువకుడి ఆత్మహత్య

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



పదేళ్లుగా ప్రాణంగా ప్రేమించిన యువతి దూరం పెట్టిందన్న మనస్థాపంతో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన కర్నూలు నగరంలోని శ్రీరాంనగర్‌లో చోటుచేసుకుంది. ఘటన వివరాలు: పోలీసుల కథనం ప్రకారం.. శ్రీరాంనగర్‌కు చెందిన బి.సి. బాలన్న రెండో కుమారుడు బి. సతీష్ (27), అదే వీధికి చెందిన జనార్ధన్ రావు కుమార్తె కల్పనాంజలి గత పది సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. అయితే, గత కొన్ని రోజులుగా సతీష్‌ను ప్రేమించడం లేదని సదరు యువతి దూరం పెట్టింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన సతీష్ జీవితంపై విరక్తి చెందాడు. ఉరివేసుకొని మృతి: ఆదివారం (మే 3) ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో 10:00 నుండి 10:30 గంటల మధ్య సతీష్ మొదటి గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకున్నాడు. కొంత సమయం తర్వాత ఇంటికి వచ్చిన తల్లి, కుమారుడు వేలాడుతుండటం చూసి కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు వెంటనే అతడిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే సతీష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి బి.సి. బాలన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గేదెను ఢీకొన్న అంబులెన్స్ -తప్పిన ప్రమాదం





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామ సమీపంలోని శైలేంద్ర రెడ్డి గోడెం సమీపంలో ఓ అంబులెన్స్ ప్రమాదవశాత్తు గేదెను ఢీకొంది. ఆదివారం సాయంత్రం గిద్దలూరు నుంచి నంద్యాలకు ఓ ప్రైవేట్ అంబులెన్స్ లో రోగులను తీసుకెళ్తుండగా గేదెలు అడ్డు రావడంతో ఢీకొందని ప్రయాణికులు తెలిపారు. ఈ ప్రమాదంలో అంబులెన్స్ ముందు భాగం దెబ్బతింది. మహానంది రోడ్డు విబాగం సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ప్రైవేట్ అంబులెన్స్ లోని రోగులను 108 వాహనంలో నంద్యాల ఆసుపత్రికి తరలించారు. ప్రైవేట్ అంబులెన్స్ లేని రోగులకు ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోలేదని పోలీసులు తెలిపారు.

## భూ సమస్యలకు తక్షణ పరిష్కారం : కలెక్టర్

**రాయచోటి**



రాయచోటి జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 22–ఎ భూ సమస్యలకు పిజిఆర్ఎస్ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వేగంగా పరిష్కారం లభిస్తూ ప్రజల్లో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగంపై నమ్మకం మరింత పెరుగుతోందని కలెక్టర్ నిశాంత్‌కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాయచోటి సబ్ డివిజన్ పరిధిలో రాయచోటి, సంబేపల్లి మండలాల్లో చాలా ఏళ్లుగా పరిష్కారం కాని 22–ఏ సమస్యలకు సంబంధించి 13 మందికి చెందిన 41 ఎకరాల భూముల వివాదాలను పరిష్కరించి, సంబంధిత ప్రొసీడింగ్స్‌ను లబ్ధిదారులకు మంజూరు చేశామని కలెక్టర్ చెప్పారు. సోమవారం పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా రైతులకు పత్రాలను అందజేశారు. సర్వే నంబర్ల సవరణలు, కొత్త సర్వే నంబర్ల చేర్పులు, అడంగల్ వివరాల సరిదిద్దడం వంటి సమస్యలతో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ చర్యల ద్వారా స్పష్టమైన ఉపశమనం లభించింది.

## వాణిజ్య సిలిండర్ ధరలను ఉప సంహరించుకోవాలి: సీపీఐ



**మహానంది, పల్లె వెలుగు**

కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధర తగ్గించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్, మండల కార్యదర్శి ఆర్ సామేలు డిమాండ్ చేశారు. ఆదివారం మహానందిలో వారు మాట్లాడుతూ..దేశంలో ఎన్నడూ లేని విధంగా వాణిజ్య సిలిండర్ ధర ఏకంగా రూ.993 పెంచడం దుర్మార్గం అని, ఈ ఏడాది కాలంలో మూడుసార్లు పెంచి పేదల నడ్డి విరిచారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా చిరు వ్యాపారుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, రాబోయే రోజుల్లో గృహ అవసరాల సిలిండర్ ధర కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ ఆసియాలో యుద్ధ ప్రభావం నెలకొన్నా... పెట్రోల్, ఉంటుందని నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ప్రధాని మోడీ కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలు మోసం చేశారన్నారు.మోదీ ప్రభుత్వ హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న-చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని ఇప్పటికే ధరలు పెరుగుదలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఐదురాష్ట్రాల ఎన్నికలు ముగిసిన తక్షణమే వాణిజ్య సిలిండర్ ధర పెంచి షాక్ ఇచ్చారని, రెండు మూడు రోజుల్లో తిరిగి పెట్రోలు, డీజిల్ ధరలు పెంచేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన వాణిజ్య సిలిండర్ ధరలను ఉప సంహరించు కోవాలని, లేని పక్షంలో సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సన్నద్ధమవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, షేక్ దస్తగిరి వలి, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు గంగ కాలువలో పడిన టిప్పర్ అదృశ్యం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 3 :**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కృష్ణ నంది సమీపంలో తెలుగు గంగ కాలువలో పడిపోయిన టిప్పర్ అదృశమైంది. మూడు రోజుల క్రితం అధికంగా మట్టిలోడుతో వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి కాలువలోకి వెళ్లిపోయింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో తెలుగు గంగ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి తర్వాత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మూడు రోజుల నుండి కాలువలోనే పడి ఉన్న టిప్పర్ ను బయటికి తీసేందుకు ప్రయత్నాలు చేశారు. ఆదివారం సాయంత్రం పొద్దుపోయిన తర్వాత మరో టిపర్ను ఆ ప్రాంతానికి తెచ్చుకొని కాలవలో నుండి టిప్పర్ను బయటకు తీశారు. ఎవరు ఊహించని రీతిలో గట్టుపై ఎక్కించిన టిప్పర్ డ్రైవర్ అక్కడి నుండి టిప్పర్ తో సహా అదృశమైపోయాడు. టిప్పర్ బయటికి తీసే సమయంలో తెలుగు గంగకు చెందిన అధికారులు అక్కడ ఉన్నారా? లేదా? అన్న విషయం తెలియాల్సి ఉంది. గత కొద్ది రోజుల నుండి ఈ ప్రాంతంలో నుండి మట్టిని తరలిస్తున్న మాఫియా దారులు డీకేటి పొలాలకు రాయల్టీ తెచ్చుకొని మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించి లక్షల రూపాయలను సొమ్ము చేసుకున్నారని తెలుస్తోంది. అవి పట్టాదారు భూములా? లేక డికెటి భూములా? అన్న విషయాలను రెవిన్యూ శాఖ నిగ్గు తేల్చాల్సి ఉంది.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది గ్రామానికి చెందిన శ్రీనివాసరావు (54) అనే వ్యక్తి చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందారు. ఆదివారం ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మహానందిలోని హోటళ్లల్లో వంట మాస్టర్ గా పనిచేస్తూ జీవనం సాగించే శ్రీనివాసరావు అనారోగ్యంతో మంచంలో నుంచి కిందపడటంవల్ల తలకు గాయమైందన్నారు. శనివారం ఉదయం 9 గంటలైనా భార్య ఈరమ్మ ఎంత ప్రయత్నించినా నిద్రలేవక పోవడంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. మెరుగైన వైద్యం కొరకు అక్కడ వైద్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారన్నారు. అక్కడ కోలుకోలేక రాత్రి 10.40 గంటలకు చనిపోయారన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామన్నారు.

# కాటసాని ఆరోపణలు అబద్ధం

## -కబ్జా చేసింది వైసిపి నాయకులే







**ఆధారాలతో సహా నిలదీసిన కల్లూరు మండల టిడిపి నాయకులు -బస్తిపాడు గ్రామకంఠం భూమిలో వాస్తవాలను వెల్లడించిన గ్రామ పెద్దలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం బస్తిపాడు (సామాదుల పల్లె పాత గ్రామం)లోని గ్రామకంఠం భూమిపై మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని కల్లూరు మండల సీనియర్ నాయకులు మరియు బస్తిపాడు గ్రామ పెద్దలు ధ్వజమెత్తారు. ఆదివారం సాయంత్రం వివాదాస్పద సర్వే నెంబర్ 382లోని 1.93 సెంట్ల స్థలాన్ని వారు స్వయంగా పరిశీలించి, అక్కడ జరుగుతున్న వాస్తవాలను మీడియాకు వివరించారు. సొంత పార్టీ నాయకులను పక్కన పెట్టుకుని బురద చల్లుతారా? ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిన్నటి దినం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ స్థలానికి వచ్చి టిడిపి నాయకులు కబ్జా చేస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. నిన్న ప్రెస్ మీట్ పెట్టినప్పుడు కాటసాని పక్కనే ఉన్న వైసిపి నాయకులే ఈ భూమిని కబ్జా చేస్తున్నారని వారు ఆధారాలతో సహా నిరూపించారు. గతంలో వైసిపి మండల ప్రెసిడెంట్గా పనిచేసిన కురువ ఈశ్వరయ్య, తన సొంత అల్లుడు కె. రామాంజనేయులు ద్వారా పక్కనే ఉన్న గ్రామకంఠం భూమిని ఆక్రమించి, అందులో టెంకాయ చెట్లు నాటుకుంటూ వస్తున్నారని వారు పేర్కొన్నారు. గ్రామస్తుల అభ్యంతరాన్ని రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటు: ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తుంటే గ్రామస్తులు గమనించి, ఇది గ్రామానికి ఉపయోగపడాలని అడ్డుకున్నారని.. దీనిని జీర్ణించుకోలేక వైసిపి లీడర్ వెంకట రమణారెడ్డి దురుద్దేశంతో మాజీ ఎమ్మెల్యేను పిలిపించి టిడిపి నాయకులపై బురద చల్లడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. కబ్జా చేస్తున్నది మీ అనుచరులని తెలిసి కూడా, వారిని వెనకేసుకొస్తూ ఎదుటివారిపై నిందలు వేయడం కాటసాని స్థాయికి తగదని విమర్శించారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల సీనియర్ నాయకులు, బస్తిపాడు గ్రామ నాయకులు చిన్న రాజు, సురేష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మన్న మరియు పెద్ద సంఖ్యలో గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సతీష్ ఆత్మహత్యపై సెగలు: టీడీపీ నేత గట్టు తిలక్ అరెస్టుకు డిమాండ్

**టీడీపీ నాయకుడి వేధింపులే కారణమని మాల సంఘాల ఆగ్రహం - కర్నూలు శ్రీరాంనగర్‌లో ఉద్రిక్తత.. బాధితుడి తండ్రి ఫిర్యాదు - సూసైడ్ నోట్‌లో తిలక్ పేరు ఉందన్న మాల జేఏసీ చైర్మన్ యాట ఓబులేష్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



నగరంలోని శ్రీరాంనగర్‌లో బరిగేల సతీష్ (27) అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మాల సామాజిక వర్గానికి చెందిన సతీష్ మృతికి తెలుగుదేశం పార్టీ నాయకుడు గట్టు తిలక్ కారణమని మాల సంఘాల నాయకులు మరియు కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేయడంతో స్థానికంగా కలకలం రేగింది. మూడు రోజులుగా వేధింపులు.. ప్రాణహాని బెదిరింపులు ఘటనా స్థలానికి చేరుకున్న రాయలసీమ మాల సంఘాల జేఏసీ చైర్మన్ యాట ఓబులేష్ మాట్లాడుతూ.. సతీష్ ఆత్మహత్యకు టీడీపీ నాయకుడు గట్టు తిలక్ ప్రత్యక్ష కారణమని ఆరోపించారు. సతీష్ రాసిన సూసైడ్ నోట్‌లో తిలక్ పేరు స్పష్టంగా ఉందని, పోలీసుల ద్వారా గత మూడు రోజులుగా పిలిపించి వేధింపులకు గురిచేశారని తెలిపారు. “చంపేస్తాను.. కుటుంబాన్ని రోడ్డు పాలు చేస్తాను“ అంటూ బెదిరించడం వల్లే మనస్తాపం చెందిన సతీష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీ అండతో భయభ్రాంతులకు గురిచేసిన తిలక్‌పై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు: తమ కళ్లముందే పెరిగిన కుమారుడు విగతజీవిగా పడి ఉండటం చూసి తల్లి శోభారాణి, తండ్రి బాలన్న కన్నీరుమున్నీరవుతున్నారు. తమ కుమారుడు ఏ తప్పూ చేయలేదని, కేవలం వేధింపుల వల్లే ఈ అఘాయిత్యం చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. పెద్ద ఎత్తున మద్దతు: బాధిత కుటుంబానికి సంఘీభావంగా సీపీఎం నాయకుడు నర్సిములు, కట్టారి సురేష్, సందీప్, సూర్యప్రకాశ్ తో పాటు పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, మాల సంఘాల నేతలు తరలివచ్చారు. దర్యాప్తు పారదర్శకంగా జరగాలని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా బాధ్యులను అరెస్ట్ చేయాలని వారు స్పష్టం చేశారు. బాధితుడి తండ్రి బాలన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాత్రి వేళల్లో విజిబుల్ పోలీసింగ్ కట్టుదిట్టం









**నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదే శాల మేరకు కర్నూలు జిల్లాలో ప్రజ ల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ‘విజిబుల్ పోలీసింగ్’ కార్యక్ర మాన్ని విస్తృతంగా కొనసాగిస్తు న్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేరాల నియంత్రణతో పాటు అను మానాస్పద వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. శనివారం రాత్రి నుండి తెల్లవారు జాము వరకు కర్నూలు మూడవ పట్టణ సీఐ శేషయ్య ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో ప్రత్యేక విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. బ్లూ కోల్ట్స్ బృందాలు మరియు క్యూఆ ర్టీ పోలీసు బృందాలు పాల్గొని కట్టు దిట్టంగా విజిబుల్ పోలీసింగ్ చేప ట్టాయి. రహదారి ప్రమాదాల నివా రణకు “స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో” కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్ర జలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా సమస్య లు ఉంటే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్112 /100కు సమాచారం ఇవ్వాలని సూచిం చారు.

# అగ్నిప్రమాద బాధిత రైతుకు నష్ట పరిహారం చెల్లించాలి

## -కాటసాని రామభూపాల్ రెడ్డి






**గుట్టపాడులో రైతు మహబూబ్ బాషాను పరామర్శించిన వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు**

**సుమారు రూ.6 లక్షల ఆస్తి నష్టం.. వెంటనే ఆదుకోవాలని డిమాండ్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

మండల పరిధిలోని గుట్టపాడు గ్రామంలో అగ్నిప్రమాదానికి గురై సర్వస్వం కోల్పోయిన రైతు మహబూబ్ బాషాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్న ఆయన, బాధితుడికి ధైర్యం చెప్పారు. కన్నీరు పెట్టిన రైతు: ఈ అగ్నిప్రమాదంలో రైతుకు చెందిన పంట ఉత్పత్తులు, ఇతర సామగ్రి కాలిపోవడంతో సుమారు రూ. 6 లక్షల మేర నష్టం వాటిల్లిందని కాటసాని పేర్కొన్నారు. కష్టపడి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో ఇలా జరగడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ఆయన, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి రైతుకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వానికి డిమాండ్: ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద రైతు ఇంతటి భారీ నష్టాన్ని తట్టుకోవడం సాధ్యం కాదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు నష్టాన్ని అంచనా వేసి, బాధిత రైతుకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి



**నందవరం పల్లె వెలుగు మే- 3**

నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్ వారి చిన్నాన్న ఆర్ డబ్ల్యూ ఎస్ సైట్ ఇంజెనీర్ గా పనిచేస్తున్న భాస్కర్ రెడ్డి స్వామి,మాజీ సర్పంచ్ కుమిదీని దేవి ల రెండవ కుమారుడు గోపాల్ కృష్ణ,సరిత ల వివాహం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,మండల కన్వీనర్ మాచపురం ఖాసీం వలి,సహకార సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్,గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు,గజేంద్ర రెడ్డి,గొర్రెల సంఘం అధ్యక్షులు కొండా రెడ్డి,ధర్మారెడ్డి,చిన్న ఉసేని దస్తగిరి,చాకలి రామకృష్ణ,టైలర్ సోమేశ్,దమ్మిడి సోమేశ్,తులసి యాదవ్,ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి,క్రిష్ణ బాబు,బోయ రంగన్న,నడిపి నరసన్న,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సతీష్ మృతితో నాకేం సంబంధం -గట్టు తిలక్





**రాజకీయ కుట్రలో భాగంగానే నాపై ఆరోపణలు: గట్టు తిలక్ -ఆధారాలు ఉంటే చూపాలి.. బహిరంగ సవాల్ విసిరిన టీడీపీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు**

**పదేళ్ల బంధమని వైసిపి నేతలు అబద్ధాలు చెబుతున్నారు -కలపనాంజలి తండ్రి జగన్ -ఆడపిల్లను వేధిస్తుంటే తండ్రిగా నా వద్దకు వస్తే సాయం చేశాను: తిలక్ వివరణ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

శ్రీరాంనగర్‌కు చెందిన యువకుడు సతీష్ ఆత్మహత్య ఘటనపై టీడీపీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు గట్టు తిలక్ స్పందించారు. ఈ కేసులో తనపై వస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. సతీష్ మృతికి తనకు ఎటువంటి సంబంధం లేదని, వైసిపి నాయకులు ఉద్దేశపూర్వకంగానే టీడీపీ ప్రతిష్టను దెబ్బతీయడానికి తనను మరియు మంత్రి టి.జి. భరత్‌ను ఈ వివాదంలోకి లాగుతున్నారని ఆరోపించారు. వాస్తవాలను వెల్లడించిన తిలక్: ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ.. మృతుడు సతీష్ గత కొన్నాళ్లుగా తమ కుటుంబ స్నేహితుడైన జగన్ కుమార్తె కల్పనాంజలిని వేధిస్తున్నాడని తెలిపారు. సతీష్ బెదిరింపులకు తాళలేక ఆ యువతి గతంలోనే రెండు సార్లు ఆత్మహత్యాయత్నం చేసిందని వెల్లడించారు. బాధితురాలి తండ్రి తన వద్దకు వచ్చి మొరపెట్టుకోగా, ఒక తండ్రికి సహాయం చేయాలనే ఉద్దేశంతోనే తాను పోలీసుల వద్దకు వెళ్లానని చెప్పారు. అంతేకాకుండా, సతీష్ మరియు అతని కుటుంబ సభ్యులు తాము చేసిన తప్పును అంగీకరిస్తూ పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా సంతకం చేసి ఇచ్చిన లెటర్ కూడా ఉందని తిలక్ స్పష్టం చేశారు. వైసిపి నాయకులపై ధ్వజం: వైసిపి జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి పదేళ్ల నుంచి వారికి ప్రేమ వ్యవహారం ఉందని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సతీష్ వేధింపులకు సంబంధించిన ఆడియోలు, వీడియోలు తన వద్ద ఉన్నాయని, త్వరలోనే వాటిని సిఐ కి అప్పగిస్తానని తెలిపారు. తాను సతీష్‌ను ఎప్పుడూ వ్యక్తిగతంగా బెదిరించలేదని, కనీసం ఒక్క ఫోన్ కాల్ లేదా మెసేజ్ అయినా చేసినట్లు నిరూపిస్తే రాజకీయం వదిలేస్తానని ఓపెన్ ఛాలెంజ్ చేశారు. బాధితురాలి తండ్రి జగన్ వెర్షన్: మృతుడు సతీష్ తన కుమార్తెను పిచ్చిగా ప్రేమించడమే కాకుండా, యాసిడ్ పోస్తానని, చంపేస్తానని బెదిరించేవాడని మృతుడి తండ్రి జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే సతీష్ తన ఆఫీసులో ఒత్తిడి కారణంగా ఒకసారి ఆత్మహత్యాయత్నం చేశాడని, ఇప్పుడు కూడా అదే కారణంతో లేదా తన తప్పు బయటపడుతుందనే భయంతో ఆత్మహత్య చేసుకుని ఉంటాడని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పుడు ఆరోపణలతో ఒక సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టి రాజకీయం చేయడం మానుకోవాలని ఆయన కోరారు.

# రాజధానిలో పేదల అభివృద్ధి విస్మరణ

**గుంటూరు : పల్లె వెలుగు మే 3**




రద్దు చేసిన స్థలాలకు ప్రత్యామ్నాయం చూపాలి. సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు. రాష్ట్ర ప్రభుత్వం రాజధానిలో పేదల సంక్షేమాన్ని విస్మరించి, పెద్దలకు భూములు దోచిపెడుతోందని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు అన్నారు. ప్రజారాజధానిగా ఉండాలంటే పేదల సంక్షేమానికి చర్యలు చేపట్టాలన్నారు. గుంటూరు బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధానిలోని ఆర్5 జోన్‌లో ఇళ్ల స్థలాలు రద్దయిన పేదలకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సిఆర్‌డిఎ పరిధిలోని గుంటూరు, మంగళగిరి, దుగ్గిరాల, కృష్ణా, ఎన్‌టిఆర్ జిలాల్లోని 50 వేల మంది పేదలకు 900 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించారని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం జిఒ 91 ద్వారా రద్దు చేసిందని, వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించలేదని గుర్తుచేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని వాగ్దానం చేసిందని, దాని ప్రకారం స్థలాలు రద్దయిన పేదలకు సుమారు రెండు వేల ఎకరాలు కేటాయించాల్సి ఉందన్నారు. రైతుల నుండి సేకరించిన వేలాది ఎకరాలకు తక్కువ ధరకు కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని విమర్శించారు. వివిధ ప్రైవేటు యూనివర్సిటీలకు ఎకరం రూ.50 లక్షలకే కేటాయిస్తూ, ప్రభుత్వ సంస్థలకు మాత్రం నాలుగైదు కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో పేదల ఇళ్ల స్థలాల సమస్యలపై మేలో ఆందోళనలు చేసి, అప్పటికీ స్పందించకపోతే జూన్‌లో మంత్రి లోకేష్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, ఈమని అప్పారావు, బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు







**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**

**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరని యంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికా రులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధి లలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. సత్ప్రవర్తనతో జీవించా లని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకా లని, చట్ట వ్యతిరేక కార్యకలాపా లకు దూరంగా ఉండాలని సూచిం చారు. చట్ట వ్యతిరేక కార్యకలా పాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# నేడు రాష్ట్రంలో వడగాడ్పులు, వర్షాలు

**అమరావతి బ్యూరో :**



రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఎండతీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్‌డి ప్రఖర్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సోమవారం నాడు రాష్ట్రంలోని 27 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. దక్షిణ చత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మీదుగా కొమోరియన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించడంతో అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఆదివారం నెల్లూరు జిల్లా గూడూరులో ఈ ఏడాది అత్యధిక ఉష్ణోగ్రత 46.2, ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 46.1 డిగ్రీలు రికార్డయ్యాయని పేర్కొన్నారు. 16 జిల్లాల పరిధిలోని 286 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

# టీడీపీలో 500 మంది భారీగా చేరికలు



ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది చేరిక



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 3**

ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం గంజహళ్లి మరియు నందవరం మండలం మిట్టసోమపురం గ్రామాలకు చెందిన 17, 249, 250, 251 బూత్‌ల పరిధిలోని సుమారు 500 మంది వైఎస్సార్‌సీపీ మరియు ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి మరియు ఫోకస్ బూత్స్ అబ్సర్వర్ పోతురాజు రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ ముందుకు వస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సభ్యులు పోతురాజు రవికుమార్, మార్కెట్ యార్డు చైర్మన్, మండల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడగాల్పుల వేళ వాతావరణ శాఖ చల్లని కబురు

**అమరావతి : పల్లె వెలుగు మే 3**



భారతదేశంలో ఈ ఏడాది అసాధారణమైన వాతావరణ మార్పులు కలగనున్నాయి. సాధారణంగా మే నెల అంటే భానుడి భగభగలు, వడగాలులతో అల్లాడిపోయే ప్రజలకు ఈసారి వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. 2026 మే నెలలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎమ్‌డి అంచనా వేసింది. ఈ వర్షపాతం దీర్ఘకాల సగటు కంటే 110 శాతానికి పైగా మించి ఉంటుందని వెల్లడించింది. 1971 నుండి 2020 మధ్య నమోదైన డేటా ప్రకారం.. మే నెలలో దేశవ్యాప్త సగటు వర్షపాతం 64.1 మి.మీ. అయితే ఈ ఏడాది దేశంలోని మెజారిటీ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురవనున్నాయి. ఇది పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా వేసవి ఆరంభంలో వచ్చే తీవ్రమైన వడగాలుల ప్రభావాన్ని గణనీయంగా తగ్గిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో వడగాలుల స్థానంలో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల వరదలు.. మరికొన్ని చోట్ల కరువు. దేశవ్యాప్తంగా వర్షాలు ఉన్నప్పటికీ, వాటి పంపిణీ ఏకరీతిగా ఉండదు. వాయువ్య, మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో వర్షాలు దంచి కొట్టనున్నాయి. తూర్పు, ఈశాన్య భారత్, అలాగే తూర్పు-మధ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాంతీయ అసమతుల్యత వేసవి పంటలపై, నీటిపారుదలపై ఆధారపడే వ్యవసాయంపై ప్రభావం చూపవచ్చు. మే 3 నుండి మే 6 వరకు అప్రమత్తం. ఐఎండి పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. మే 5 వరకు పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఈశాన్య రాష్ట్రాల్లో గంటకు 40-60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉంది. మే 3 నుండి మే 6 మధ్య పశ్చిమ హిమాలయ ప్రాంతం, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయి. పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నిపుణుల హెచ్చరిక. వసంతకాలం ముగిసి, నైరుతి రుతుపవనాలు ప్రవేశించే ముందు ఇలాంటి తుఫాను వాతావరణం సహజమేనని, అయితే ఈసారి వర్షాల తీవ్రత, పరిమాణం గతంతో పోలిస్తే చాలా ఎక్కువగా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తక్కువ సమయంలో కురిసే భారీ వర్షాల వల్ల పంట నష్టం, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే అవకాశం ఉంది. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, చేతికి వచ్చిన పంటలను భద్రపరుచుకోవాలని, తాజా ఐఎమ్‌డి అప్‌డేట్‌లను ఎప్పటికప్పుడు ఫాలో అవ్వాలని సూచించడమైనది.

# మంగంపేట బైరెటీస్ అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలి

**తిరుపతి సిటీ : పల్లె వెలుగు మే 3**

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు. ఎపిఎండిసి పరిరక్షణ లిపోరాట కమిటీ ఏర్పాటు. ఎపిఎండిసి మంగంపేట బైరెటీస్ గనులలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర న్యాయ విచారణ చేపట్టాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంగంపేట బేరైటీస్ గనుల పర్యవేక్షణకు మిల్లు యజమానులతోనూ, కార్మిక సంఘాల నేతలతో ఎపి ఎండిసి పరిరక్షణ పోరాట కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సింగరావుబి మాట్లాడుతూ మంగంపేట గనుల వ్యవహారంలోబి వేల కోట్ల రూపాయల అవినీతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రైవేట్ కంపెనీలకు గనుల కేటాయింపుల రద్దు చేయాలని, వాటి పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని, కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని, ప్రజా సంపదను రక్షించే విధానాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పలువురు నేతలు మాట్లాడుతూ మంగంపేట బైరెటీస్ వంటి విలువైన ఖనిజాన్ని తక్కువ ధరలకు, ప్రైవేట్ కంపెనీలకు కేటాయించడం వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతోందని, ఇది ప్రజాసంపద దోపిడీకి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాలు, మిల్లు యజమానులు, ప్రజాప్రతినిధులు కలిసి పాల్గొని



ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గనుల పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, స్థానిక ప్రజల జీవనోపాధి రక్షణ కోసం "ఎపి ఎండిసి పరిరక్షణ పోరాట కమిటీ"ని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి కన్వీనర్గా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, వాటి పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని, కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని, ప్రజా సంపదను రక్షించే విధానాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పలువురు నేతలు మాట్లాడుతూ మంగంపేట బైరెటీస్ వంటి విలువైన ఖనిజాన్ని తక్కువ ధరలకు, ప్రైవేట్ కంపెనీలకు కేటాయించడం వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతోందని, ఇది ప్రజాసంపద దోపిడీకి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాలు, మిల్లు యజమానులు, ప్రజాప్రతినిధులు కలిసి పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గనుల పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, స్థానిక ప్రజల జీవనోపాధి రక్షణ కోసం "ఎపి ఎండిసి పరిరక్షణ పోరాట కమిటీ"ని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి కన్వీనర్గా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వాటి పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని, కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని, ప్రజా సంపదను రక్షించే విధానాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పలువురు నేతలు మాట్లాడుతూ మంగంపేట బైరెటీస్ వంటి విలువైన ఖనిజాన్ని తక్కువ ధరలకు, ప్రైవేట్ కంపెనీలకు కేటాయించడం వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం జరుగుతోందని, ఇది ప్రజాసంపద దోపిడీకి ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాలు, మిల్లు యజమానులు, ప్రజాప్రతినిధులు కలిసి పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గనుల పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన, స్థానిక ప్రజల జీవనోపాధి రక్షణ కోసం "ఎపి ఎండిసి పరిరక్షణ పోరాట కమిటీ"ని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి కన్వీనర్గా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు జయచంద్ర, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐ వచ్చింది జీవితం తలకిందులయ్యింది



**అమరావతి : పల్లె వెలుగు మే 3**

టెక్ రంగంలో అనూహ్యమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వచ్చిన తర్వాత టెక్ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. మానవజీవితం మరింత సులువు అవుతోంది. ఇదే సమయంలో ఎఐ ఉద్యోగాలకు ఎసరు పెడుతోంది. దిగ్గజ టెక్ కంపెనీలతో పాటు అన్ని కంపెనీలు తమ లేఆఫ్స్ ప్రకటిస్తున్నాయి. తాజాగా ఉద్యోగం కోల్పోయిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన పరిస్థితిని వివరిస్తూ. చేసిన సోషల్ మీడియా పోస్ట్ వైరల్‌గా మారింది. దాదాపు 18 ఏళ్లు అనుభవం ఉన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను ఉద్యోగం నుంచి తొలగించారు. ఎఐ కారణంగా తన ఉద్యోగం పోయిందని పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం తాను మెక్‌డొనాల్డ్స్ వెయిటర్‌గా పనిచేస్తున్నట్లు రెడ్డిట్ పోస్ట్‌లో రాశారు. తాను 18 ఏళ్ల సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పనిచేశానని, అయితే 8 నెలల క్రితం ఉద్యోగం కోల్పోయినట్లు చెప్పారు. కంపెనీ 12 మంది ఇంజనీర్ల టీం ను తొలగించి, ఇద్దరు ఎఐ నిపుణులను నియమించుకుందని, అప్పటి నుంచి 100కు పైగా ఉద్యోగాల కోసం అప్లై చేసుకున్నప్పటికీ, ఇంకా కొత్త ఉద్యోగం రాలేదని చెప్పారు. ప్రస్తుతం తన కుటుంబాన్ని పోషించుకోవడానికి, ఇంటి రెంట్ చెల్లించడానికి మెక్‌డొనాల్డ్స్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూల్లో అనేక అనుభవాలను ఎదుర్కొన్నట్లు చెప్పారు. తాను చెప్పే సమాధానాలతో ఇంటర్వ్యూయర్లు నచ్చడం లేదని, డెవలపర్ల పని అయిపోయిందని, కంప్యూటర్ సైన్స్ డిగ్రీకి ఇప్పుడు విలువ లేదని నిర్మొహమాటంగా చెబుతున్నారని అతను వెల్లడించారు. తన లాంటి చాలా మంది ఇంజనీర్లు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఇప్పుడు ఎఐ వల్ల కంపెనీలు తక్కువ మందితో పనికానిచ్చేస్తోందని, ఎక్కువ మంది ఉద్యోగుల్ని తీసుకోవడానికి ఇష్టపడటం లేదు. ఎఐ టూల్స్ ఉపయోగించాలని చాలా కంపెనీలు కోరతున్నాయి. ప్రస్తుతం టెక్ రంగం ఎఐపై పట్టు సాధిస్తేనే ఉద్యోగాలు ఉండే పరిస్థితి నెలకొంది. ఇంటర్వ్యూల్లో ఎఐ గురించి, దాని ఉపయోగించడం గురించి తెలియని వాళ్లు వెనకబడిపోతున్నారు.

# భౌతిక శాస్త్ర విభాగంలో పి. హెచ్.డి అందుకున్న ఆదోని వాసి విజయ సరిత





**ఆదోని (కర్నూలు) : పల్లె వెలుగు మే 3**

ఆదోనికి చెందిన మద్రి విజయసరిత భౌతిక శాస్త్ర విభాగంలో పి. హెచ్.డి అందుకున్నారు. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ భౌతిక శాస్త్ర విభాగం నుండి డాక్టరేట్ ను ఆదోనికి చెందిన మద్రి విజయసరితకి ప్రదానం చేశారు. ఆదివారం ఆమెను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . విశ్వవిద్యాలయంలోని భౌతిక శాస్త్ర విభాగంలో ఆచార్య ఎం. వి. లక్ష్మయ్య పర్యవేక్షణలో సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్స్ ఆఫ్ జింక్ డోప్డ్ లాంథనం టైటినేట్ నానో పార్టికల్స్ అనే అంశంపై పరిశోధన చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తనకు డాక్టరేట్ లభించిందనీ తెలిపారు. పరిశోధనాంశం నుంచి అధిక చార్జర్ ఎలక్ట్రికల్ కెపాస్టర్లు, సెన్సార్ పరికరాలు ఆప్టో ఎలక్ట్రానిక్ పరికరాల అనువర్తనాలకు అనుకూలంగా ఉంటాయని తెలియజేశారు. నాలుగు జాతీయ, ఒకటి అంతర్జాతీయ పరిశోధన గ్రంథాలలో ఆమె పరిశోధన పత్రాలు ప్రచురించబడ్డాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎం.విజయ సరితకు ఆమె తల్లిదండ్రులు ఆరోగ్య స్వామి, ఎం.ఆనందమ్మ, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని భౌతిక శాస్త్ర విభాగంలోని టీచింగ్ ఫ్యాకల్టీ నాన్ టీచింగ్ స్కాలర్స్ అభినందనలు తెలియజేశారు.

# రెడ్డి శ్రీరామ మూర్తి ఆశయ సాధన కోసం కృషి



**విజయనగరం టౌన్ : పల్లె వెలుగు మే 3**

సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ. ఉమ్మడి జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు, మన్యం జిల్లా మొదటి సిపిఎం జిల్లా కార్యదర్శిగా చేసి గిరిజన, వ్యవసాయ కార్మికులు కోసం, కార్మికులు కోసం, షాపు ఎంప్లాయిస్ కోసం పని చేసిన రెడ్డి శ్రీరామమూర్తి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ పిలుపునిచ్చారు. రెడ్డి శ్రీరామమూర్తి 5వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎల్ బి జి భవనంలో అయన వర్ధంతీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రెడ్డి శ్రీరామూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రెడ్డి శ్రీరామమూర్తి మరణం ఉమ్మడి జిల్లా ఉద్యమానికి తీవ్రమైన లోటు అన్నారు. ఆయన అనేక నిర్బంధాలు ఎదురొడ్డి నిలిచిన వ్యక్తి అన్నారు. గిరిజనులు కోసం, షాపింగ్ ఎంప్లాయిస్ కోసం అనేక నిర్బందలనేదుర్కొని పార్టీని నడిపారన్నారు. అనేక వర్గాలు ప్రజలు సమస్యలు కోసం పని చేశారన్నారు. కురుపాం ఎమ్మెల్యేగా సిపిఎం గెలిపించడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. వ్యవసాయ కార్మిక ఉద్యమాల్లో, గిరిజన ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలు నడిపిన వ్యక్తి అన్నారు. ఇదేదీ ఉద్యోగం కాదు చివరి రక్త బొట్టు వరకు ఉద్యమం కోసం అంకితమై పని చేసిన వ్యక్తి ఆయనన్నారు. ఆయన ఏదైతే సమాజం కోసం పని చేశారు దానిని సాధించుకోవడం కోసం ఆయన స్ఫూర్తితో పని.చేసినప్పుడే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటి సబ్యులు ఏ.జగన్మోహనరావు, రాము, వెంకటేష్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# పనుల్లో ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదు



**కోటనందూరు పోలవరం పల్లె వెలుగు మే 3**

కోటనందూరు పోలవరం నిర్మాణ పనులను ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదనే కాంట్రాక్టర్లను మంత్రి నిర్మల రామానాయుడు హెచ్చరించారు. శనివారం తుని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పోలవరం నిర్మాణ పనులపై ఆయా శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేసి అనకాపల్లి వరకూ గోదావరి జలాలు తరలించాలని సిఉం చంద్రబాబు ఆదేశించారని అన్నారు. ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలకం అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించడానికి, పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారమని అన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు సైతం నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తామని చెప్పారు. గత ఐదేళ్ల వైఎస్.జగన్ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజల చేసింది ఏమీ లేదని విమర్శించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు వైఎస్.జగన్ అడ్డుపడ్డారని అన్నారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును, లెఫ్ట్ కెనాల్ పనులను అభివృద్ధిపై దష్టి సాధించారని అన్నారు. కూటమి ప్రభుత్వం రూ.1460 కోట్లు ఖర్చు చేసి, జూన్ నాటికి అనకాపల్లి వరకూ గోదావరి జలాలు తీసుకెళ్ళేలా పనులు పూర్తిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యనమల రాజేష్, చింతమనేడు అబ్బాయి పాల్గొన్నారు.

# అన్ని తరగతుల గొంతుగా మీడియా రంగం : మంత్రి కొలుసు పార్థసారధి

**అమరావతి బ్యూరో పల్లె వెలుగు మే 3**

అన్ని తరగతుల గొంతుగా మారి ప్రభుత్వాన్ని, ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని సమన్వయం చేసే అద్భుతమైన రంగం మీడియా రంగమని సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక భాగస్వామ్యమైన మీడియా రంగం సేవలు కొనియాడదగినవని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జర్నలిస్టుల యోగక్షేమాలు చూసుకునేందుకు కూటమి ప్రభుత్వం అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమైన స్తంభమని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. సమాజంలోని అన్యాయాలు, అవినీతి, అసమానతలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత మీడియాపై ఉందని, ఆ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తున్న పాత్రికేయుల సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. పత్రికా స్వేచ్ఛ కేవలం జర్నలిస్టుల హక్కు మాత్రమే కాదని, అది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సమాజంలోని



వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# అమరావతి ఎకనామిక్ రీజియన్‌లో ప్రాంతీయ భూ సమీకరణ

**అమరావతి బ్యూరో : పల్లె వెలుగు మే 3**

44,962 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఏర్పాటు. అమరావతి ఎకనామిక్ రీజియన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మరో అతిపెద్ద భూ సమీకరణకు సిద్ధమైంది. 44,962 చదరపు కిలోమీటర్ల (1,12,40, 500 ఎకరాల) పరిధిలో పరిశ్రమల ఏర్పాటు, గృహ నిర్మాణం పేరుతో అవసరమైన చోట్ల భూ సమీకరణ చేయనుంది. తొమ్మిది జిల్లాల పరిధిలో ఏర్పాటు చేయనున్న ఈ రీజియన్లో తొలిదశలో అభివృద్ధికి అవసరమైనవంటూ 10 నుండి 12 అంశాలను గుర్తించనున్నారు. నీతిఅయోగ్ రూపొందించిన సిటీ ఎకనామిక్ రీజియన్ (సిఇఆర్) ప్లాను నిబంధనలకు అనుగుణం గా విధివిధానాలు తయారు చేయనున్నారు. దీనికి అవసరమైన నివేదికను తయారు చేసేందుకు వీలుగా వ్యూహాత్మక కన్సల్టెన్సీని ఎంపిక చేసేందుకు ఆహ్వానించిన ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లో అనేక కీలక అంశాలు పొందుపరిచారు. రీజియన్ పరిధిలో కనీసం ఎనిమిది భారీ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టుల కోసం అంతర్జాతీయ బ్యాంకులు, పెట్టుబడిదారులకు ఆమోదయోగ్యమైన రీతిలో 'బ్యాంకబుల్ ప్రీ ఫీజిబిలిటీ నివేదిక' రూపొందించనున్నారు. దీనిలో భాగంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక పెట్టుబడి అవసరాలను అంచనా వేస్తారు. ఇందులో భూమి వినియోగాన్ని కీలకంగా పేర్కొన్నారు. ప్రాజెక్టుల ఏర్పాటు కోసం కొత్తగా భూములు గుర్తించడం, ఇప్పటికే ఉన్న ల్యాండ్ బ్యాంకుతోపాటు, భూసమీకరణ పద్ధతులు అనుసరించనున్నారు. గతంలో పారిశ్రామిక ప్రాంతాల కోసం సేకరించిన భూమిని వినియోగించడానికి వీలుగా ప్లాను రూపొందించనున్నారు. వీటన్నిటికంటే ముఖ్యంగా 'రీజినల్ ల్యాండ్ పూలింగ్– విధానాన్ని రూపొందించాలని నిర్ణయించారు. అందులోనూ పట్టణ ప్రాంత విస్తరణ కీలకంగా ఉండాలనీ, ఆర్థిక అవసరాలు తీర్చేలా భూమి వినియోగ పద్ధతులు రూపొందించాలని సూచించారు. నూతన రీజియన్ పరిధిలో అమరావతి రాజధాని నగరంగా, విజయవాడ–గుంటూరు పారిశ్రామిక సేవల జంట నగరాలుగా, ఏలూరు, బాపట్ల వ్యవసాయ పారిశ్రామిక కేంద్రాలుగా, ఒంగోలు మార్కాపురం ఖనిజ ఉత్పత్తి కారిడార్‌గా అభివృద్ధి చేయనున్నారు. మూడు దశల్లో అభివృద్ధి చేయనున్న రీజియన్ ప్లాను కోసం సింగపూర్, గ్రేటర్ టోక్యో, సియోల్ అనుభవాలను పరిశీలించాలని తెలిపారు. కేంద్రం సిటీ ఎకనామిక్ రీజియన్ల కోసం రూ.5000 కోట్లు కేటాయించిన నేపథ్యంలో నిధులు రాబట్టుకోవడం రీజియన్ ఏర్పాటులో కీలకమని ఆర్ఎఫ్పిలో పేర్కొన్నారు. అమరావతి ఆర్థిక రీజియన్లో ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం, పల్నాడు, బాపట్ల మార్కాపురం జిల్లాలున్నాయి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో సుమారు 35.15 శాతం వాటాను ఈ ప్రాంతం కలిగి ఉంది. ఇందులో అమరావతి



రాజధాని చుట్టూ భూ సమీకరణ ఆధారిత అభివృద్ధి ప్లానుతోపాటు చెన్నై కోల్‌కతా జాతీయ రహదారి, ప్రతిపాదిత అమరావతి అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే, విజయవాడ–హైదరా బాద్ కారిడార్ తోపాటు విస్తృతమైన రైల్ మార్గం ఉందని పేర్కొన్నారు. వీటికితోడు కృష్ణపట్నం మచిలీపట్నం రామాయపట్నం కాకినాడ క్లస్టర్, ఓడరేవు ఆధారిత పారిశ్రామిక ప్రాంతాలు ఉన్నాయని, సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా ఉందని వీటిన్నిటినీ ఉపయోగించుకునేలా నూతన ప్లాను రూపొందించాలని పేర్కొన్నారు. వచ్చే దశాబ్దకాలంలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్లు, సెమీకండక్టర్ డిజైన్, ఎలక్ట్రిక్ వాహన భాగాలు, ఫార్మా, టెక్స్‌టైల్స్, డిఫెన్స్, ఏరోస్పేస్ , గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ప్రాంతీయ వృద్ధికి కీలకం కానున్నాయని తెలిపారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల నుండి ఆదాయం ఎక్కువ వస్తున్నా విస్తరించలేదని, నూతన ప్లానులో పట్టణ ప్రాంతాల విస్తరణకు ప్రాముఖ్యత ఇవ్వాలని తెలిపారు. ఇందులో పరిశ్రమలతోపాటు గృహ నిర్మాణానికి వీలుగా ప్లాను ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయి ఆర్థిక ప్రత్యేకతలు, వృద్ధి కేంద్రాలు కారిడార్లను గుర్తించనున్నారు. గ్రామీణ పట్టణ శివారు ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని బలపరిచేలా ప్రాంతీయ ఆర్థిక వ్యూహాలను రూపొందించనున్నారు. పెట్టుబడులకు అనువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల (పారిశ్రామిక /లాజిస్టిక్స్ /పట్టణ/ సామాజిక) జాబితాను స్థల సేకరణ, ఆర్థిక అంశాలను సిద్ధం చేయనున్నారు. పెట్టుబడులకోసం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక (1–22 ఏళ్లు) నిధుల సమీకరణ ప్లాను రూపొందించ నున్నారు.బిదీనికోసం తొమ్మిది రంగాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నారు. రాబోయే అరవై సంవత్సరాల్లో భారీ, రంగాలవారీ పరిశ్రమలు, పట్టణ సదుపాయాల కల్పన ఏర్పాటుకు ప్లానులో ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

# కనీస వేతనం రూ.30 వేలు నిర్ణయించాలి

**గుంటూరు : పల్లె వెలుగు మే 3**



బోర్డు చైర్మన్, ఇతర అధికారులకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు.

స్థానిక అరండల్‌పేటలోని ఓ హోటల్లో మంగళవారం నిర్వహించిన ఉమ్మడి గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల జోనల్ కనీస వేతన బోర్డు సమావేశాన్ని కార్మిక సంఘాలు బారుకాట్ చేశాయి. వేతన పెంపుదలకు సంబంధించి నిర్దిష్టతలు లేకపోవటంతో, మినిమం వేజ్ అడ్వైజరీ బోర్డు (కనీస వేతన సలహా మండలి)లో కార్మిక సంఘాలకు స్థానం లేకుండా టిడిపి కార్యక ర్తలతో నింపటాన్ని నిరసిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ, ఎఐటి యుసి గౌరవాధ్యక్షులు వి.రాధాకృ ష్ణమూర్తి, ఐఎన్‌టియుసి నాయకులు విసా క్రాంతికుమార్, ఐఎఫ్‌టియు కోటయ్య, ఎపిఎఫ్‌టియు నాయకులు మేకల రవికుమార్, ఐఎఫ్‌టియు నాయకులు కృష్ణ సమావేశాన్ని బారుకాట్ చేశారు. తొలుత సమావేశంలో మినిమం వేజ్ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ షెడ్యూల్ పరిశ్రమల్లో వేతనాలు పెంచడానికి సూచనలు, సలహాల కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 65 రకాల షెడ్యూల్ పరిశ్రమలు ఉన్నాయని 2012 నుండి షెడ్యూల్డ్ పరిశ్రమల్లో వేతనాలు పెరగలేదని చెప్పారు. ప్రతి ఐదేళ్లకోసారి వేతనాలు పెంచాల్సి ఉందని, ఈ విధంగా ఇప్పటికి మూడుసార్లు వేతనాలు పెరగాలని, 2027 నాటికి నాల్గవ సారి వేతన సవరణ చేయాల్సి ఉన్నా దాదాపు రెండు దశాబ్ధాలుగా కనీస వేతనాలు పెంచలేదని వివరించారు. దీనివల్ల ప్రస్తుత ఆకాశాన్నంటిన ధరలు, అందుతున్న వేతనాల మధ్య భారీ వ్యత్యాసంతో కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం కనీస వేతనం రూ.30 వేలు ఉండాలని కోరారు. 2012లో ఒక విడిఎ పాయింట్‌కు రూ.10.50 ఉంటే ఆ తర్వాత దానిని రూ.6కు తగ్గించారని, దీని వల్ల కార్మికులకు నష్టం జరిగిందని తెలిపారు. మినిమం వేజ్ అడ్వైజరీ కమిటీ అనేది ఒక ఫార్స్‌గా మారిందని, అధికార టిడిపి పార్టీ అనుకూల బోర్డుగా మార్చారని విమర్శించారు. అడ్వైజరీ కమిటీ బోర్డులో టిడిపి కార్యకర్తలు మినహా జాతీయ కార్మిక సంఘాలకు, స్వతంత్ర సంఘాలకు స్థానం కల్పించలేదని, దీనిని బట్టి ఈ ప్రభుత్వం యాజమాన్యాల కోసం తప్ప కార్మికుల కోసం పనిచేయట్లేదని స్పష్టమవుతోందని అన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు కె.బాబుప్రసాద్, జి.రమణ, బి.ముత్యాలరావు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

# రెండు భాషల మధ్య సజీవ వారధి

**విశాఖపట్నం, పల్లె వెలుగు మే 3**



ఎల్.ఆర్. స్వామి గారి సాహిత్యం తెలుగు- మలయాళ సాహిత్యాల మధ్య ఒక సజీవ వారధి. ఆయన కథలు, అనువాదాలు, విమర్శలు ఏ రూపంలో చూసినా- భాష, సంస్కృతి, మనిషి అనుభవాల మధ్య ఉన్న గీతలను చెరిపేసే ప్రయత్నాలే. కేరళలోని త్రిచూర్‌లో 1944లో జన్మించిన ఆయన, ఉద్యోగరీత్యా విశాఖపట్నం వచ్చి, తెలుగు అమ్మాయిని పెళ్లి చేసుకుకుని అక్కడే స్థిర పడ్డారు. పలు సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొన డమే కాక 'సహృదయ సాహితి' సంస్థ వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులుగా కూడా వ్యవహరిం చారు. విశాఖ సాహిత్య ప్రపంచంలో ఆయన ఒక ప్రధాన స్వరంగా గుర్తింపబడ్డారు. మాతృ భాష తమిళం అయినప్పటికీ, తెలుగు- మల యాళ భాషల మధ్య అనువాద సాహిత్యానికి ఆయన చేసిన సేవ అపారమైనది. గురజాడ కథలను వ్యాఖ్యానసహితంగా వెలువరించిన 'గురజాడ కథా మంజరి' పుస్తకానికి రాచపాళెం చంద్రశేఖర రెడ్డి, నేను సహ సంపాదకత్వం వహించి వెలువరిం చాము. ఆ పుస్తకాన్ని ఆయన మలయాళంలోకి అనువదించడమే కాకుండా ఒక పబ్లిషర్‌ని పరిచయం చేసి మలయాళ ప్రజలకు గురజాడ సాహిత్యం అందుబాటులోకి వచ్చేలా కృషి చేశారు. ఆయన వట్టి మాటలు చెప్పని గట్టి మేల్ తలపెట్టే సాహితీవేత్త. 2024లో మిత్రుడు శేఖరమంత్రి ప్రభాకర్ గారి సాయం తో విశాఖపట్నంలో ఆయన కూతురు ఇంట్లో కలిశాను. అంతకు ముందురోజే ఎఋశ్రీఋఎంఅం చేయించుకుని ఇంటికి వచ్చారు. మరునాడు ఆయన మనవరాలి పెళ్లి. అయినా నాకు ఆయన్ని కలిసే అవకాశం ఇచ్చారు. ఆయన సాహితీ శిఖరమే కాదు; నిజజీవితంలో కూడా ఆజానుబాహుడు. ఆయన కూతురు చక్కని తెలుగులో పలకరించి ఆతిథ్యం ఇచ్చారు. తెలుగుభాష బతకాలంటే ఉద్యమాలు ఊరేగిం పులూ అవసరం లేదు; ఇంట్లో తెలుగుని బతికించుకుంటే చాలు అనిపించింది. మలయాళ రచయిత కె.పీ.రామునుణ్ణి రచించిన ను ఆయన తెలుగులో 'సూఫీ చెప్పిన కథ'గా అనువదించి నందుకు 2015లో కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం లభించింది. మలయాళ మూకథలోని సూఫీ తత్వం, మానవ సంబంధాల సంక్లిష్టత, లింగ- సామాజిక ప్రశ్నలు అన్నీ తెలుగులో కూడా అదే భావధారతో అనువదించారు. భాషా నైపుణ్యం మాత్రమే కాదు, సంస్క ృతి అంతర్భావాన్ని అర్థం చేసుకునే లోతు కూడా ఈ అనువాదంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్.ఆర్.స్వామి రచనల్లో భాషల మధ్య సంస్కృతుల అనుసంధానం ఒక ప్రధాన లక్షణం. ఆయన కథలు, అనువాదాలు మలయాళ- తెలుగు సంస్క ృతుల మధ్య ఉన్న భావవ్యత్యాసాలను సున్నితంగా, సహజంగా కలుపుతాయి. వంటి సంకలనాల్లో మధ్య తరగతి జీవితం, కార్మికవర్గం సమస్యలు, గ్రామ- నగర విలువల మధ్య సంఘర్షణలు స్పష్టంగా కనిపిస్తాయి. ఆయన కథన శైలి సరళమైనదే అయినా లోతైనది. సూటిగా చెప్పే భాష, మృదువైన రూపకాల వినియోగం, స్థానిక పదాల సహజ ప్రవాహం- ఇవి కథలను పాఠ కుడికి దగ్గర చేస్తాయి. అణగారిన వర్గాల గొంతును వినిపించడం, అభ్యుదయ భావ జాలం, మానవతా దృక్పథం ఆయన రచనల్లో కనిపించే అంశాలు. ఆయన కథకుడిగా ఉన్న ప్రతిభను ప్రతిబింబిస్తుంది. మధ్య తరగతి జీవితం, కార్మిక వర్గం సమస్యలు, గ్రామీణ విలువలు -ఇవన్నీ సున్నితమైన మానవతా దృక్పథంతో చిత్రించ బడ్డాయి. బహుభాషా అనుభవం వల్ల వచ్చే సాంస్కృతిక లోతు కథల్లో ప్రత్యేకంగా కనిపిస్తుంది. 'కొండ దొరసాని' అనువాదంలో గ్రామీణ జీవనంలోని సామాజిక శక్తి సంబంధాలు, వర్గ- లింగ అసమానతలు ప్రధా నాంశాలు. స్వామి గారి అనువాదం మూలకథ యొక్క భావసారాన్ని, భాషా వాతావరణాన్ని తెలుగులో సహజంగా పునర్నిర్మిస్తుంది. ఎల్.ఆర్. స్వామి అనువాద సిద్ధాంతం రెండు ప్రధాన సూత్రాలపై నిలబడి ఉంది. అవి : భాషా నిష్ఠ, సంస్కృతి సార పునర్నిర్మాణం. మూలకథ యొక్క భావాన్ని, వాతావరణాన్ని, పాత్రల మానసిక నిర్మాణాన్ని యథాతథంగా నిలబెట్టడంలో ఆయన అత్యంత జాగ్రత్త వహించారు. మలయాళ కథల్లో కనిపించే స్థానిక సంస్క ృతి, భాషా వాతావరణం, సామాజిక నిర్మాణం ఁ తెలుగులో సహజంగా అనిపించేలా మార్చడం ఆయన ప్రత్యేకత. కొండదొరసాని, పాండవపురం, ముద్రాలు వంటి అనువాదాల్లో ఈ సంస్కృతి-సార పునర్నిర్మాణం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన అనువాదాలు కేవలం భాషా మార్పు కాదు; రెండు భాషల సాహిత్య సంప్రదాయాలను పరస్పరం పరిచయం చేసే వారధి. తెలుగు కవులు గోపీ, శిఖామణి, విజయలక్ష్మి పండిట్ రచనలను మలయాళంలోకి తీసుకెళ్లడం ఆయన ద్విభాషా ప్రజ్ఞకు ఉదాహరణ. ఆధునిక తెలుగు అనువాద సాహిత్యంలో ఆయన నాణ్యతా ప్రమాణాన్ని స్థాపించారు. మూలభాషా భావాన్ని కోల్పోకుండా, లక్ష్యభాష లో సహజత్వాన్ని నిలబెట్టడం ఆయన ప్రత్యేకత. ఇది ఆధునిక అనువాదకులకు ఒక పాఠశాలలా మారింది. తెలుగు- మలయాళ సాహిత్య పరస్పర ప్రవాహానికి ఆయన ప్రధాన శక్తి. ఆయన లేకపోతే మలయాళంలోని అనేక గొప్ప రచనలు తెలుగులోకి రాకపోయేవి; అలాగే తెలుగు కథలు మలయాళ పాఠకులకు చేరేవి కాదు. అనువాదకుడిగానే కాకుండా కథకుడి గానూ ఆయన ఆధునిక తెలుగు కథా సంప్రదాయంలో ఒక మృదువైన, మానవతా స్వరం. గోదావరి స్టేషన్, కథకాసం, లోగుట్టు పెరుమాళ్ళుకెరుక వంటి కథాసంకలనాలు ఆయన స్వతంత్ర రచనా శైలిని ప్రతిబిం బిస్తాయి. ఈరోజు ఆయన లేరు. ఆయన తెచ్చిన పుస్తకాలు, పరిచయం చేసిన రచయితలు, చూపించిన అనువాద ప్రమాణాలు- మనతోనే ఉంటాయి. భాషలు వేరు కావచ్చు, మనసులు కాదు. పదాలు వేరు కావచ్చు, భావాలు కాదు. అన్నిటికంటే ముఖ్యంగా ఆయన భేషజం లేని, పైతొడుగులు లేని మనిషి; అనారోగ్య స్థితిలో కూడా తెలుగు భాష, సాహిత్యాన్ని బతికించే ప్రయత్నం చేసిన అక్షర పిపాసి. ఆయన తెలుగు సాహితీవేత్తలకు ఆదర్శం కావాలి. (కేంద్ర అకాడెమీ సాహిత్య పురస్కార గ్రహీత ఎల్ ఆర్ స్వామి 24వ తేదీన విశాఖపట్నంలో కన్నుమూశారు.)

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలంటూ కట్టెల పొయ్యి వెలిగించి సిపిఎం నిరసన

**ప్యాపిలి (నంద్యాల) : పల్లె వెలుగు మే 3**




కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరను అమాంతంగా 993 రూపాయలు పెంచి జనం మాడు పగలగొట్టిందని సిపియం పట్టణ కార్యదర్శి నక్కి.శ్రీకాంత్ విమర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నక్కి.శ్రీకాంత్, మాణిక్యం శెట్టి, నాగ మద్దయ్య మాట్లాడుతూ ఁ. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు మాయ మాటలు చెప్పుతూ అమాంతంగా ధరలు పెంచుతూ పేదలపై గుదిబండ మోపుతున్నారని అన్నారు. ఫిబ్రవరి తరువాత మార్చి ఒకటిన రూ.144, ఏప్రిల్ 1న 200 రూపాయలు పెంచిన సర్కారు ఇప్పుడు మే ఒకటిన ఒకేసారి 993 రూపాయలు పెంచడం అమానుషమన్నారు. వాణిజ్య సిలిండర్ ధర రూ. 3,071 కి పెరిగిందని, 48 % పెంపు అత్యంత దారుణమైనది అని వారన్నారు. ఈ పెంపుదల వాణిజ్య సిలిండర్లదే మనకేం పరవాలేదు అని ఈ దేశంలో ఏ ఒక్క పౌరుడు అనుకున్నా పప్పులో కాలేసినట్టేనన్నారు ! ఈ రోజు వాణిజ్య సిలిండర్ ధర పెంచిన ప్రభుత్వం రేపు గృహ వినియోగదారులకు వంట గ్యాస్ ధరను అలాగే పిఎన్‌జి ధరను కూడా పెంచవచ్చునన్నారు. అంతకుమించి పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి ధరలను మరింతగా పెంచే ప్రమాదం ఉందన్నారు. పర్యవసానంగా ప్రయాణాల మొదలు సరుకు రవాణా కూడా భారమవుతుందని తెలిపారు. నిత్యావసర సరుకులన్నిటి ధరలు పెరగక తప్పదు అని తెలిపారు. వెరసి నెలకు ఒక్కో కుటుంబానికి వేల రూపాయల అదనపు భారం పడుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దుర్నిర్ణయాల మూలంగా ప్రజాజీవనం అతలాకుతలం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధర పెంపు కొన్ని పారిశ్రామికోత్పత్తుల ధరలు పెరగడానికి దారితీస్తుందన్నారు. అంతకుమించి రోడ్డు పక్కన పెట్టుకునే తోపుడు బండ్లు మొదలుకొని బహుళ అంతస్తుల రెస్టారెంట్ల లోనూ తినుబండారాల ధరలు పెరగక తప్పదు అని చెప్పారు. అది రోజువారి కూలి చేసుకునే అసంఘటిత కార్మికులు, చిరుద్యోగాలు చేసుకునే బ్యాచిలర్లు కొంతమంది విద్యార్థులకు పెను భారం అవుతుంది అన్నారు. దేశంలో మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు ఎటువంటి ధరలు పెంచబోమని ప్రతిరోజు అనేక సందర్భాలలో ఉదర గొట్టిన ప్రధాని నరేంద్ర మోడీ హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రజలకు మాయమాటలు చెప్పిన కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఎన్నికల్లో అయిపోయిన తర్వాత ప్రజలపై భారాలు మోపే విధంగా చిన్నపాటి చిరు వ్యాపారులు రోడ్డున పడే దుస్థితి తీసుకువచ్చేందుకు గ్యాస్ ధరలు పెంచడమే అవుతుందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం తానా అంటే తందానా అంటూ రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోపుతున్న భారాలపై ఒక మాట కూడా మాట్లాడకుండా కేంద్ర ప్రభుత్వానికి భజన చేయడం చాలా దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ భజన మానకపోతే రాబోయేటువంటి కాలంలో చంద్రబాబుకు తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రజలకు మాయమాటలు చెప్పిన కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఎన్నికల్లో అయిపోయిన తర్వాత ప్రజలపై భారాలు మోపే విధంగా చిన్నపాటి చిరు వ్యాపారులు రోడ్డున పడే దుస్థితి తీసుకువచ్చేందుకు గ్యాస్ ధరలు పెంచడమే అవుతుందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం తానా అంటే తందానా అంటూ రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోపుతున్న భారాలపై ఒక మాట కూడా మాట్లాడకుండా కేంద్ర ప్రభుత్వానికి భజన చేయడం చాలా దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ భజన మానకపోతే రాబోయేటువంటి కాలంలో హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రజలకు మాయమాటలు చెప్పిన కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఎన్నికల్లో అయిపోయిన తర్వాత ప్రజలపై భారాలు మోపే విధంగా చిన్నపాటి చిరు వ్యాపారులు రోడ్డున పడే దుస్థితి తీసుకువచ్చేందుకు గ్యాస్ ధరలు పెంచడమే అవుతుందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం తానా అంటే తందానా అంటూ రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలపై కేంద్ర ప్రభుత్వం మోపుతున్న భారాలపై ఒక మాట కూడా మాట్లాడకుండా కేంద్ర ప్రభుత్వానికి భజన చేయడం చాలా దుర్మార్గమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ భజన మానకపోతే రాబోయేటువంటి కాలంలో ఈ కార్యక్రమంలో చిన్న రహిమాన్, షమీం బేగం, నక్కి హరి, ప్రభాకర్, బిబి, శ్రీనివాసులు, వెంకటేష్, మదన గోపాల్, రాజు, సుంకన్న, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# చేదు నిజాలు మాట్లాడడం దేశ ఆరోగ్యానికి వసరం

## -రచయిత తుంచర్ల రాజారాం

**అనంతపురం : పల్లె వెలుగు మే 3**

అనంతపురం నగరంలోని స్థానిక ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాలలో ఆదివారం (03-05-2026) న మానవత కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి రచించిన 15 వ పుస్తకం చేదు నిజాలు పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రముఖ రచయిత విశ్లేషకులు విమర్శకులు తుంచర్ల రాజారాం అధ్యక్షత వహించారు. తన అధ్యక్ష ఉపన్యాసంలో గత మూడు దశాబ్దాలుగా సమాజ సేవ ఊపిరిగా పనిచేస్తూ తన చేస్తున్న సేవా కార్యక్రమాల అనుభవాలని గత ఏడు సంవత్సరాల్లో 15 పుస్తకాలు రచించి అచ్చువేసి పుస్తక రూపమిచ్చి సమాజానికి అందించారు. ఆయన రచించిన ప్రతి పుస్తకములోని ప్రతి అక్షరము ఆయన స్వీయ అనుభవమే ఆయన అక్షర రూపం ఇచ్చే క్రమంలో పేదోడి అవస్థలు పేదోని నిర్లక్ష్యం చేసే వ్యవస్థల్ని తులనాడుతూ చేదు నిజాలు నిర్మోహమాటంగా మాట్లాడడం ఆయనకు అలవాటైపోయిందిఁ అందుకే చేదు తినడం దేహ ఆరోగ్యానికి ఎంత అవసరమో లేదు నిజాలు మాట్లాడడం దేశ ఆరోగ్యానికి అంతే అవసరం అని ఆయన ప్రసంగంలో తెలియజేశారు. పుస్తక ఆవిష్కరణ మాజీ ఎంపీటీసీ వీ.కే అరుణమ్మ ప్రసంగిస్తూ ఁ. తన సోదరుడు తన చేతుల మీదుగా 15వ పుస్తకం ఆవిష్కరించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ కుటుంబ నేపథ్యంలో సమాజం పట్ల ఈ ఆలోచనలు మా కుటుంబానికి వారసత్వంగా వచ్చాయని ఆమె అన్నారు. కృతి స్వకర్త , ఎల్లూరి విశ్వనాథ్ జిడ్డుకృష్ణమూర్తి జాతీయ కార్యదర్శి, తరముల అమరనాథ రెడ్డి సేవారంగంలో ఎనలేని కృషి చేస్తున్నారని అనంతపురం జిల్లాలో రక్తదాన కార్యక్రమానికి రక్తదాన ఉద్యమంగా తీర్చిదిద్దారని. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలకి సంపూర్ణ



సహాయ సహకారాలు అందిస్తామని అనంతపురం జిల్లాలో తరమల గ్రామానికి ఉన్న ప్రత్యేకతను మరింత కొంతకాలం చెప్పుకునే విధంగా కార్యక్రమాలు చేయాలని ఆయన ఆశించారు. కావాల్సిన సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తామని ఎల్లూరి విశ్వనాథ్ పేర్కొన్నారు. ఆత్మీయ అతిథిగా గుంటి మురళీకృష్ణ భరద్వాజ్ ప్రసంగిస్తూ . అమరనాథ రెడ్డి ఆలోచన మాట చేత ఒకటే ఉంటుందని గత రెండు దశాబ్దాలుగా ఆయనను దగ్గరగా ఆచరిస్తూ పూర్తి పొందుతూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ఆయనలో నిర్మోహమాటం తత్వము సమయపాలన ప్రతి ఒక్కరిని పూర్తి నిస్తుందని ఆయన కొనియాడారు. ఆత్మీయ అతిథిగా మహా బోధి సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు దాసన్న గారి కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ఁ. అనంతపురం నగరంలో సాహిత్య సంస్థలకు రచయితలకు కొదవ లేదన్నారు అయినా వారి అందరిలో తరిమెల అమరనాథ రెడ్డికి ఒక ప్రత్యేక స్థానం ఉందని మానవత ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఒక ప్రత్యేకత ఆయన ప్రసంగాలు చేసేటప్పుడు చెప్పేవారు చేస్తూ చెప్పినప్పుడు వినేవారు విని ఆచరించినప్పుడు సమాజంలో మనం ఆశించిన మార్పు వస్తుందని ఆయన ఆచరిస్తూ చెబుతున్నారని సబికులను వివరించారు. మరో ఆత్మీయ అతిథిగా గుత్తి గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ శ్రీమతి పద్మావతి ప్రసంగిస్తూ. గత రెండు దశాబ్దాలుగా ఆయనను దగ్గరగా ఆచరిస్తూ పూర్తి పొందుతూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ఆయనలో నిర్మోహమాటం తత్వము సమయపాలన ప్రతి ఒక్కరిని పూర్తి నిస్తుందని ఆయన కొనియాడారు. ఆత్మీయ అతిథిగా మహా బోధి సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు దాసన్న గారి కృష్ణమూర్తి ప్రసంగిస్తూ ఁ. అనంతపురం నగరంలో సాహిత్య సంస్థలకు రచయితలకు కొదవ లేదన్నారు అయినా వారి అందరిలో తరిమెల అమరనాథ రెడ్డికి ఒక ప్రత్యేక స్థానం ఉందని మానవత ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఒక ప్రత్యేకత ఆయన ప్రసంగాలు చేసేటప్పుడు చెప్పేవారు చేస్తూ చెప్పినప్పుడు వినేవారు విని ఆచరించినప్పుడు సమాజంలో మనం ఆశించిన మార్పు వస్తుందని ఆయన ఆచరిస్తూ చెబుతున్నారని సబికులను వివరించారు. మరో ఆత్మీయ అతిథిగా గుత్తి గేట్స్ అమరనాథరెడ్డి కమ్యూనిస్టు పార్టీ కుటుంబ నేపథ్యం ఉండడంతో సమాజానికి ఏదో చేయాలనే తపన సమాజంలో ఆయన చేసిన కార్యక్రమాలు నిర్వహించే కార్యక్రమాలకు అనుభవాలు వాటిని ఆయన అక్షర సేద్యం చేసి ఆ ఫలాలను పుస్తక రూపంలో సమాజానికి అందించారు. అనంతపురం జిల్లాలో తరిమెల గ్రామానికి ఒక ప్రత్యేకత కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి ద్వారా తరిమెల గ్రామం ప్రత్యేకంగా సంతరించు ఉంది అదే పరంపరలో అమరనాథ రెడ్డి గారి ద్వారా మరొక్కసారి తరిమెల గ్రామం కొత్త తరాలకు పరిచయం అయిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మానవతకో -కన్వీనర్ సలీం మాలిక్ ఏ ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, డిప్యూటీ రిటైర్డ్ కలెక్టర్ గోవిందరాజులు మానవ హక్కుల రాష్ట్ర నాయకులు ఎస్ఎం భాష, స్వచ్ఛంద సంస్థ అధినేతలు, నగరంలో ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నిండా ముంచిన అకాల వర్షం -తడిసిన కళ్లాల్లో ధాన్యం

**రాజమహేంద్రవరం ప్రతినిధి, జగ్గంపేట :**

ఈదురు గాలులకు రాలిన మామిడి కాయలు పలుచోట్ల విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు. అకాల వర్షం రైతులను నిండా ముంచింది. ఆదివారం ఒక్కసారిగా కురిసిన వర్షానికి కళ్లాల్లో ధాన్యం తడిచిపోయింది. ఈదురుగాలులకు మామిడి పంటకు తీవ్రనష్టం వాటిల్లింది. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. గంటపాటు ఈదురుగాలులతో కూడి వర్షం పంటలకు నష్టాన్ని చేకూర్చింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 40 వేల ఎకరాల్లో కళ్లాలో వరి పంట తడిసినట్టు ప్రాథమిక అంచనా. జగ్గంపేట మండలం కాట్రావులపల్లిలో కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిచిపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. కోసి వారం రోజులు అవుతున్నా మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తడిచిపోయి తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెట్ట ప్రాంతమైన



జగ్గంపేట, గండేపల్లి, కోటనందూరు, రౌతులపూడి, ఏలేశ్వరం, గొల్లప్రోలులో ఈదురుగాలుకు 40 ఎకరాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముమ్మిడివరం, రామచంద్రపురం, ఉప్పలగుప్తం, కాట్రేనికోన, కొత్తపేట, ఆత్రేయపురం, రావులపాలెంలో వీచిన గాలులకు చెట్లు విరిగా పడ్డాయి. 17 విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. విద్యుత్ తీగలపై కొమ్మలు విరిగిపడటంతో సాయంత్రం వరకూ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పిడుగు పాటుకు కౌలు రైతు మృతి. అకాల వర్షం నేపథ్యంలో ఆదివారం పిడుగుపాటుకు గురై కాకినాడ జిల్లా సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయం సమీపంలో కౌలు రైతు పెన్నాడ అర్జున్ రావు(60) మృతి చెందారు. పెద్దాపురం మండలం జి. రాగంపేట గ్రామానికి చెందిన ఆయన సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయం సమీపంలో రెండు ఎకరాలను కౌలుకు తీసుకుని వరి పండించారు. ఆదివారం భారీ వర్షం కురవడంతో కళ్లాల్లో ఉన్న ధాన్యంపై తార్పాలిన్ కప్పేందుకు వెళ్లారు. ఈ సమయంలో ఆయనపై పిడుగుపడడంతో మృతి చెందారు. ధాన్యం కొనుగోలు చేయకే నష్టం :- గొడుగు చక్రరావు, రైతు కాట్రావులపల్లి. జగ్గంపేట మండలం. నేను 26 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేశాను. వరి పంట కోసి ధాన్యం రాశులుగా వేసి వారం రోజులు అవుతోంది. ఇ-క్రాప్ కూడా చేయించాను. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో తడిసిపోవడం వల్ల నష్టం వాటిల్లింది. పంట కోసి వారం అయ్యింది : -కందా వెంకటరమణ, రైతు, కాట్రావులపల్లి. పంట కోసి వారం రోజులు అయ్యింది. వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. మరలా అరబెట్టాలంటే నాలుగు రోజులు పడుతుంది. తుపాను అంటున్నారు. ఏమి చేయాలో అర్థం కావట్లేదు. అధికారులు ధాన్యం కొనే ఏర్పాటు చేయాలి

# 60 శాతం పంటను తెగనమ్ముకున్న రైతులు

**అమరావతి ప్రతినిధి- : పల్లె వెలుగు మే 3**

పట్టించుకోని కేంద్రం. 80 శాతం హార్వెస్టింగ్ పూర్తి. 3 వేల కోట్లు నష్టం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వలన రబీలో మొక్కజొన్న పండించిన రైతులు నిండా మునిగారు. పంటల సరళిలో వచ్చిన మార్పుల కారణంగా రబీలో అసాధారణంగా మొక్కజొన్న విస్తీర్ణం పెరగగా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆ పర్యవసానాలను ముందుగా పసిగట్టడంలో వైఫల్యం చెందింది. మరోవైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంట కొనుగోళ్లు, మార్కెట్‌లో జోక్యం తదితర పథకాల నుంచి వైదొలిగి నామమాత్రంగా ప్రైస్ డిఫరెన్స్ పేమెంట్ (పిడిపి)ని అమలు చేస్తోంది. మొక్కజొన్న పంట ధరలు భారీగా పతనం కావడంతో రైతులు పండించిన పంట మొత్తానికీ పిడిపిని అమలు చేయడంతో పాటు రాష్ట్రం వాటా నిధులను సైతం కేంద్రమే భరించాలని కూటమి ప్రభుత్వం తరపున స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రెండుసార్లు లేఖలు రాసినా స్పందించలేదు. ఇంకోవైపు రబీలో సాగు చేసిన మొక్కజొన్నలో చాలా మట్టుకు కోతలు ముగిశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయన్న ఆశ చచ్చిపోయి ధర వచ్చిన కాడికి అధిక భాగం పంటను తెగనమ్ముకున్నారు. ఇప్పటికి రైతులు ఎంఎస్‌పితో పోల్చితే తక్కువలో తక్కువ రూ.2 వేల కోట్ల వరకు నష్టపోయారని అంచనా. వాస్తవంగా పంట పండించడానికి చేసిన ఖర్చుతో చూసుకుంటే రూ.3 వేల కోట్ల వరకు కోల్పోయారని తెలుస్తోంది. ఏడున్నర లక్షల ఎకరాలు పెరిగింది. రబీలో మొక్కజొన్న సాధారణ సాగు విస్తీర్ణం 5 లక్షల ఎకరాలు కాగా ఈ తడవ అసాధారణంగా సాగు 12.5 లక్షల ఎకరాలకు



చేరుకుంది. గతేడాది 4.65 లక్షల ఎకరాల్లో సాగైంది. సాధారణ సాగు కంటే ఏడున్నర లక్షలు పెరగడానికి పంటల సరళిలో వచ్చిన మార్పులే కారణం. రెండేళ్ల నుంచి మిర్చి, పత్తి, వేరుశనగ, పొగాకు, తదితర పంటలకు ధరల్లేవు. దాంతో ఆ పంటల స్థానంలో మొక్కజొన్న వేశారు. ఈ మార్పును అంతపెద్ద వ్యవస్థ కలిగిన ప్రభుత్వం పట్టించుకోలేదు. గ్రామస్థాయికి వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు. ఇ-క్రాప్ నమోదులు జరుగుతున్నాయి కూడా. వాతావరణం అనుకూలించడం, భూగర్భజలాలు, ప్రాజెక్టులలో నీటి లభ్యత అందుబాటులో ఉండటంతో రైతులు మొక్కజొన్నకు కనీస గ్యారంటీ ఉందని తలచి ఆ పంట సాగుకు మళ్లారు. అత్యధికంగా నంద్యాల జిల్లాలో లక్షన్నర ఎకరాలకుపైన సాగైంది. ఇంకా బాపట్ల, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, అనంతపురం, కడప, కర్నూలు తదితర జిల్లాల్లో మొక్కజొన్న సాగు ఎప్పటికంటే పెరిగింది. పంట దిగుబడి సైతం ఆశాజనకంగా ఉంది. రబీలో 40 లక్షల టన్నులకుపైన దిగుబడి వస్తుందని అంచనా వేశారు. కాగా దీనిలో ఇప్పటికే 80 శాతం పంట కోతలు పూర్తయ్యాయి. ఇంకా 20 శాతం విస్తీర్ణంలో పంట కోతలకు సిద్ధంగా ఉంది. చేతికొచ్చిన పంటలో 60 శాతం మేర రైతులు ఎంఎస్‌పి క్వింటాకు రూ.2,400కాగా, అంత కంటే సరాసరిన రూ.800 వరకు ధర కోల్పోయారు. సుమారు 25 లక్షల టన్నుల పంటను ఈ ధరకు అమ్ముకున్నారని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఆ వంతున రైతుకు ఎంఎస్‌పి రానందున రూ.2 వేల కోట్ల వరకు నష్టాలను చవిచూశారు. ఉత్పత్తి ఖర్చుతో (కౌలుతో సహా) లెక్కేస్తే నష్టం రూ.3 వేల కోట్లకు పైమాటే. చేతికొచ్చిన పంటలో 20 శాతాన్ని (సుమారు 8 లక్షల టన్నులు) నిల్వకు అవకాశం ఉన్న రైతులు ధర కోసం నిల్వ చేసి ఎదురు చూస్తున్నారు. హార్వెస్టింగ్ జరిగితే ఇంకో 8-10 లక్షల టన్నుల పంట రైతుల చేతికొస్తుంది. ఇవే పరిస్థితులు కొనసాగితే హార్వెస్టింగ్ చేసే రైతులు సైతం ధర లేక నష్టపోవాల్సి వస్తుంది. ప్రభుత్వం తాత్సారం/ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు తెరవలేదు. పంటను కొనుగోలు చేయకుండా పిడిపి అంటోంది. అది కూడా కార్యాచరణలోకి రాలేదు. వేసవిలో కురుస్తున్న అకాల వర్షాలు రైతులను బెంటేలెత్తిస్తున్నాయి. డీజిల్, పెట్రోలు కొరత పంట కోతలకు ఆటంకంగా మారింది. మే నెల సమీపించడంతో రానున్న ఖరీఫ్‌నకు సిద్ధం కావాల్సి ఉంది. ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై ఉందని ప్రభుత్వం ప్రకటించింది. పంట కాలాన్ని మే 15కు కాస్త ముందుకు జరపాలని చెబుతోంది. ఈ పరిస్థితులు ఉండి కూడా మొక్కజొన్న పంట కొనుగోలుపై ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. ప్రభుత్వ చర్యలు రైతులను ఆదుకొనేలా కాకుండా వారి మానాన వారిని వదిలిపెట్టేవిగా ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

# జిజిహెచ్ లో శానిటేషన్ కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలి

**కడప అర్బన్ : పల్లె వెలుగు మే 3**

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ కాంట్రాక్టర్ గా ఉన్న పద్మావతి హాస్పిటల్ అండ్ ఫెసిలిటీస్ మేనేజ్మెంట్ సర్వీసెస్ యాజమాన్యం భాస్కర్ నాయుడు, మేనేజర్ బాలాజీ ని తక్షణమే అరెస్టు చేసి, కాంట్రాక్టును బ్లాక్ లిస్టులో పెట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. శనివారం మృత్యుంజయ కుంటలోనే సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన కార్మికులను వయోపరిమితి పేరుతో తొలగించారని పేర్కొన్నారు. ఇప్పటివరకు వీరికి వేతనాలు సక్రమంగా ఇవ్వకపోగా, ఇచ్చిన వేతనంలో కూడా కోత విధించారని విమర్శించారు. మిగిలిన కార్మికులకు ఇప్పటివరకు రూ. 13,960 వేతనాలు ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 58 సంవత్సరాలు నిండిన వారికి మూడు నెలల వేతనాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇలాంటి దుచ్చర్యలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని, రద్దు




చేయాలని డిమాండ్ చేశారు. జి జి హెచ్ లో మేనేజర్ గా వ్యవహరిస్తున్న బాలాజీ మహిళా కార్మికులని చూడకుండా మాటల ద్వారా మానసికంగా హింసిస్తున్నారని తెలిపారు. ఇలా మాట్లాడడం పద్ధతి కాదు అని అడిగితే వారికి విధులకు వచ్చినా గైర్హాజరుగా నమోదు చేస్తున్నారని చెప్పారు. ఈ విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం హాస్యాస్పదమన్నారు. ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 58 సంవత్సరాలు నిండిన వారికి మూడు నెలల వేతనాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇలాంటి దుచ్చర్యలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జి జి హెచ్ లో మేనేజర్ గా వ్యవహరిస్తున్న బాలాజీ మహిళా కార్మికులని చూడకుండా మాటల ద్వారా మానసికంగా హింసిస్తున్నారని తెలిపారు. ఇలా మాట్లాడడం పద్ధతి కాదు అని అడిగితే వారికి విధులకు వచ్చినా గైర్హాజరుగా నమోదు చేస్తున్నారని చెప్పారు. ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 58 సంవత్సరాలు నిండిన వారికి మూడు నెలల వేతనాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇలాంటి దుచ్చర్యలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జి జి హెచ్ లో మేనేజర్ గా వ్యవహరిస్తున్న బాలాజీ మహిళా కార్మికులని చూడకుండా మాటల ద్వారా మానసికంగా హింసిస్తున్నారని తెలిపారు. ఇలా మాట్లాడడం పద్ధతి కాదు అని అడిగితే వారికి విధులకు వచ్చినా గైర్హాజరుగా నమోదు చేస్తున్నారని చెప్పారు. ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 58 సంవత్సరాలు నిండిన వారికి మూడు నెలల వేతనాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇలాంటి దుచ్చర్యలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జి జి హెచ్ లో మేనేజర్ గా వ్యవహరిస్తున్న బాలాజీ మహిళా కార్మికులని చూడకుండా మాటల ద్వారా మానసికంగా హింసిస్తున్నారని తెలిపారు. ఇలా మాట్లాడడం పద్ధతి కాదు అని అడిగితే వారికి విధులకు వచ్చినా గైర్హాజరుగా నమోదు చేస్తున్నారని చెప్పారు. సమావేశంలో సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు చంద్రారెడ్డి, పి.వెంకటసుబ్బయ్య, ఆప్కాస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పవన్ పాల్గొన్నారు.

# తక్షణమే రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయాలి : సిపిఎం నిరసన



**నెల్లూరు (సచివాలయం) : పల్లె వెలుగు మే 3**

నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 11వ డివిజన్ సచివాలయం వద్ద శుక్రవారం ఉదయం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలతో కలిసి వెళ్లి సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ నగర్, రాయపుపాలెం, పల్లిపాలెం లో రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వాలని, ఎన్టీఆర్ నగర్ లో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. అనంతరం ప్రజాదర్బార్ లో ఉన్నటువంటి అధికారులకు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు ఆవుల పెంచలయ్య మాట్లాడుతూ ఉ నెల్లూరు సిటీలోని 70 శాతానికి పైగా పేద మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాలలో పొజిషన్ సర్టిఫికెట్లు బీఫారం పట్టాలు ఉండటం, రిజిస్ట్రేషన్ సౌకర్యం వాటికి లేకపోవడం వల్ల ఆస్తి ఉన్న ప్రజల అక్కరకు ఆస్తి ఉపయోగపడకుండా ఉండే పరిస్థితి ఏర్పడినదని అన్నారు. రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం నుండి రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయడం వల్ల ప్రజలకు పెద్ద ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మంత్రి నారాయణ తక్షణమే రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ రాయపుపాలెం పల్లెపాలెం తదితర ప్రాంతాలలో ఈ పరిస్థితి తీవ్రంగా ఉందని తెలిపారు. ఈ ప్రాంతాలన్నీ కూడా ప్రభుత్వం లేఅవుట్లు వేసి నిరుపేద మధ్యతరగతి ప్రజలకు ఇచ్చినవేనని తెలిపారు. ఎన్టీఆర్ నగర్ లో రేషన్ షాపు లేకపోవడం వల్ల ప్రజలు సరుకులు తెచ్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ధర్నా అనంతరం ప్రజలతో కలిసి ప్రజాదర్బార్ లోనున్న నగరపాలక సంస్థ అధికారులకు అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ శాఖ కార్యదర్శి జి మురళి, సిపిఎం నెల్లూరు నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, ఐద్వా జిల్లా అధ్యక్షులు శివ కుమారి, స్థానిక నాయకులు పసుపులేటి.మల్లికార్జున, టి.నారాయణ, బి.వెంకటేశ్వర్లురెడ్డి, కర్తం.బాబు, కత్తి.చిన్న, పి.సురేష్, నాగరాజు, యమ్.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసులు, పి.సుందర ప్రవీణ్, రవీంద్ర, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నూతన ఇంచార్జ్ మేయర్ గా రూప్ కుమార్ యాదవ్

**మేయర్ స్రవంతి రాజీనామా ఆమోదం**



**నెల్లూరు కార్పొరేషన్ : పల్లె వెలుగు మే 3**

నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో గురువారం కౌన్సిల్ అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యులు, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ గా ఉన్న పొట్లూరు స్రవంతి ఈనెల 14వ తేదీన వ్యక్తిగత కారణాల వల్ల పదవికి రాజీనామా చేసి పత్రాన్ని జిల్లా కలెక్టర్ వారికి తన ప్రతినిధుల ద్వారా అందజేశారని తెలిపారు. తదుపరి చేపట్టవలసిన చర్యలపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం జరుపుకునేందుకు ఏర్పాటు చేయాలని సూచిస్తూ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ ఆదేశించారని వివరించారు. కావున నేడు ఏర్పాటు చేసిన అత్యవసర సర్వసభ్య సమావేశంలో పొట్లూరు స్రవంతి రాజీనామాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిందని రూప్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఇంచార్జ్ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన రూప్ కుమార్ యాదవ్ ను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంధన సరఫరాలో తాత్కాలిక రేషనలైజేషన్ విధానం

## -కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప జిల్లాలో ఇటీవల పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేందుకు తాత్కాలిక రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాలో ఇంధన సరఫరాపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనపె ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్, జెసి నిధి మీనాలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు అయిన ఐఒసిఎల్, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, నయారా, రిలయన్స్ సంస్థలకు చెందిన పలు రిటైల్ అవుట్‌లెట్లలో ఇంధనం కొరత ఏర్పడిందని చెప్పారు. ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేందుకు సరఫరాలో రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 242 పెట్రోల్ బంకులు ఉండగా, వీటికి వివిధ డిపోల నుంచి ట్యాంకర్ లారీల ద్వారా సరఫరా అవుతున్నాయని చెప్పారు. అయితే గ్లోబల్ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో బల్క్ వినియోగదారులు రిటైల్ బంకులపై ఆధారపడటం పెరిగిందన్నారు. దీని వల్ల కొద్దిసమయంలోనే కొన్ని బంకులలో డీజిల్ పూర్తిగా అయిపోవడం, తద్వారా సరఫరా జాప్యం ఏర్పడి ఇతర బంకులపై ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని కలెక్టర్ వివరించారు. జిల్లాలో హెచ్‌పిసిఎల్‌కు చెందిన 95 బంకుల్లో 31 బంకులు, ఐఒసిఎల్‌కు చెందిన 67 బంకుల్లో 17 బంకులు, బిపిసలెల్‌కు చెందిన 63 బంకుల్లో 19 బంకులు, ఎస్సార్/నయారా సంస్థకు చెందిన 14 బంకుల్లో 3 బంకులు, రిలయన్స్‌కు చెందిన 3 బంకుల్లో 1 బంకులో నిల్వలు లేకపోవడం గమనార్హం అన్నారు. మొత్తం 242 బంకుల్లో 71 బంకుల్లో ఇంధన కొరత ఉన్నట్లు



అధికారులు గుర్తించారన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాధారణ వినియోగానికి 10 శాతం అదనంగా ఇంధన సరఫరా చేయాలని ఆయిల్ కంపెనీలను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి పెట్రోల్ బంక్‌పై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి, సరఫరా, అమ్మకాలపై నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (ఫోన్: 08562-246344) ఏర్పాటు చేయగా, ప్రతి ఆయిల్ కంపెనీకి ఉప కలెక్టర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించి సమన్వయం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఇంధన సరఫరా సమానంగా జరిగేలా తాత్కాలికంగా రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధానం ప్రకారం మూడు చక్రాల ప్యాసింజర్ ఆటోలకు ఎలాంటి పరిమితి లేకుండా డీజిల్ అందించనుండగా, కార్లు, చిన్న సరుకు వాహనాలకు గరిష్టంగా 30 లీటర్లు, ప్రయివేట్ బస్సులు, సరుకు రవాణా లారీలకు 100 లీటర్లు, వరికోత యంత్రాలకు 80 లీటర్ల వరకు మాత్రమే డీజిల్ ఇవ్వాలని నిర్ణయించారన్నారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అంబులెన్స్‌లు, ప్రజా రవాణా వాహనాలు, నీరు, పాలు ట్యాంకర్లు, గ్యాస్ సిలిండర్ సరఫరా వాహనాలకు నిరంతర ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ అవసరాల కోసం డీజిల్ సరఫరా తహాశీల్దార్ల సిఫార్సు మేరకు అనుమతించబడుతుందని తెలిపారు. ఇకపై పెట్రోల్ బంకుల వద్ద బాటిల్స్, క్యాన్లు, డ్రమ్స్‌లో ఇంధనం నింపడం పూర్తిగా నిషేధించబడిందని హెచ్చరించారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేయకుండా ప్రభుత్వ చర్యలకు సహకరించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. ఎస్‌పి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎక్కడైనా అక్రమాలు జరుగుతున్నట్లు గమనిస్తే, వదంతులు ఉంటే వెంటనే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. పెట్రోలియం చట్టం కింద లైసెన్స్ లేకుండా ఇంధనాన్ని నిల్వ చేయడం నేరం అని, భారీ పరిమాణంలో ఇంధనాన్ని కొనుగోలు చేసే వారిపై కమర్షియల్ టాక్స్ విభాగం ద్వారా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, పెట్రోలియం యాక్ట్, జిఎస్‌టి యాక్ట్ వంటి చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు, వాహనదారులు, వినియోగదారులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. పెట్రోల్ బంకులను పరిశీలించిన కలెక్టర్ సోమవారం కడప నగర పరిధిలోని అలంఖాన్ పల్లె వద్ద ఇండియన్ ఆయిల్, దుర్గా హిందూస్తాన్ పెట్రోల్, డీజిల్ బంకులను ఆకస్మికంగా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తనిఖీ చేశారు. డీజిల్, పెట్రోల్ సరఫరా, నిల్వల విషయంలో ప్రజల్లో నెలకొన్న ఆందోళన పరిస్థితుల నేపథ్యంలో నిబంధనల మేరకే ఇంధనాన్ని వినియోగదారులకు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం డీజిల్, పెట్రోల్ ఔట్ లెట్లలో స్టాకు, సేల్స్ వివరాలను ఎప్పటికప్పుడూ అప్‌డేట్ చేయాలని నిర్వహకులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, పెట్రోలియం యాక్ట్, జీఎస్టీ యాక్ట్ వంటి చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# కొనసాగుతున్న ఇంధన ఇబ్బందులు

**చాపాడు/రాజంపేట**

ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా యుద్ధ ప్రభావం జిల్లాను తాకింది. ఈ యుద్ధ ప్రభావంతో జిల్లాలో తీవ్ర డీజిల్ కొరత నెలకొంది. ఐదు రోజులుగా మైదుకూరు ప్రాం తంలో డీజిల్ కొరత తీవ్రంగా వణికి స్తుంది. ప్రస్తుతం పెట్రోల్ కొరత కూడా వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తోంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లోని పెట్రోల్ బంకుల్లో శనివారం వరకు చాలా బంకులలో ద్విచక్రవాహనదారులతోపాటు ఆటోలు, కార్లు, జెసిబిలు, ఇతర వాహనాలు డీజిల్, పెట్రోల్ కోసం క్యూకట్టాయి. చాలా మంది అవసరానికి మించి పెట్రోల్, డిజీల్ పట్టుకోవడంతో ఆదివారం చాలా బంకుల్లో నో స్టాక్ బోర్డులు వెలిశాయి. ముఖ్యంగా మైదుకూరు, రాజంపేట, కడప, దువ్వూరు, కమలాపురం తదితర ప్రాంతాల్లో పెట్రోల్, డీజిల్ కొరత సమస్య తీవ్రంగా ఉంది. ఫలితంగా ప్రజలు ఇంధనం కోసం నానా అవస్థలు పడుతున్నారు. బారులు తీరిన వాహనదారులు రాజంపేట : పట్టణంలో పెట్రోల్, డీజిల్ కొరతతో ఆదివారం వాహనదారులు పెట్రోల్ బంకు వద్దకు బారులు తీరారు. పెట్రోల్ దొరకదు అనే భయంతో వాహనదారుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. కొన్ని పెట్రోల్ బంకులు వద్ద అధికంగా ధరలు పెంచి అమ్ముతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రకటనలు ఇస్తున్నా పెట్రోల్ బంకుల యజమానులు నో స్టాక్ బోర్డులు పెట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు. శనివారం జెసి నిధి మీనా ఆయిల్ సేల్స్ అధికారులు, పౌర సరఫరా అధికారులు, పెట్రోలియం డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని.. ఒకవేళ ఎక్కడైనా ఇంధనం కొరత వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1967 కు ఫోన్ చేసి నిలువలు అయిపోయిన విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే ఎవరైనా డీలర్లు పెట్రోల్, డీజిల్



అనవసరంగా కొనుగోలు చేసి నిల్వలు దాచిపెట్టి బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ రాజంపేటలో కొరత ఏర్పడటం వెనుక అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాజంపేటలో ఆదివారం ఉదయం కేవలం ఒకే ఒక పెట్రోల్ బంకులో మాత్రమే ఇంధనం లభించడంతో అక్కడికి వాహనదారులు పెద్ద ఎత్తున బారులు తీరి పెట్రోల్ కోసం వెంపర్లాడారు. ఆ పెట్రోల్ బంక్ కూడా ప్రతి వాహనానికి పరిమిత స్థాయిలో మాత్రమే ఇంధనం నింపడంతో అత్యవసర వాహనాలు, ప్రభుత్వ అధికారుల వాహనాలు సైతం తీవ్ర ఇబ్బందులు చవి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా పెట్రోల్, డీజిల్ కొరతకు గల కారణాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అన్ని రంగాలపై డీజిల్ ప్రభావం.. చాపాడు : చాపాడు పట్టణం చుట్టూ ఉన్న 10 బంకుల్లో డీజిల్ నిల్వలు లేవు. దీంతో వినియోగదారులు డీజిల్ కోసం అల్లాడుతున్నారు. నేషనల్ హైవే రహదారులు కావడంతో వాహనాల తాకిడి అధికంగా ఉంది. పెట్రోల్ బంకుల్లో డిజిల్ నో స్టాక్ అనే బోర్డులే దర్శనమిస్తున్నాయి. డీజిల్ కొరత అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుతం మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా వరి పంటలతో పాటు, మొక్కజొన్న పంటలను హార్వెస్టర్లతో నూర్పిడి చేస్తున్నారు. ధాన్యం, మొక్కజొన్నలను గ్రామాల్లోకి ట్రాక్టర్లు రవాణా చేస్తున్నాయి. పైగా వ్యాపారులు ధాన్యాన్ని మొక్కజొన్నలను లారీల్లో ఎగుమతి చేస్తున్నారు. ప్రస్తుతం డీజీల్ కొరతతో వ్యవసాయ రంగం పనులు నిలిచిపోయే ప్రమాదముంది. వాణిజ్య రంగం మొదలుకొని రవాణా రంగం వరకు అన్ని రంగాలపై ఈ ప్రభావం పడుతోంది. జిల్లాలో తీవ్ర డీజిల్ కొరత ఉన్నప్పటికీ అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదు. జిల్లాలో ప్రధానంగా ఇండియన్, భారత్, హెచ్‌పి డీజిల్ బంకులు ఉన్నాయి. వీటితోపాటు నయారా, జియోతోపాటు ఇతర ప్రైవేట్ కంపెనీల బంకులు నడుస్తున్నాయి. యుద్ధం కారణంగా లీటర్ డీజిల్ పై 20 నుంచి 30 రూ. అదనపు భారం ప్రభుత్వ కంపెనీలైన ఇండియన్, భారత్, హెచ్‌పి కంపెనీల పై పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి చెందిన ఆ కంపెనీలు డీజిల్ విక్రయాలను తగ్గించాలని బంకుల డీలర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. గతంలో డిజిల్ ట్యాంకర్ బంకుకు వచ్చిన తరువాత ఒకటి రెండు రోజుల్లో నగదను డీలర్లు చెల్లించేవారు. అయితే ప్రస్తుతం అడ్వాన్సులు చెల్లిస్తేనే డీజిల్‌ను సరఫరా చేస్తామని కంపెనీలు తెగేసి చెబుతున్నాయి. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న డీలర్లు ముందుగా నగదు చెల్లించలేక బంకు నడప లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో అనేకమంది డీలర్లు అడ్వాన్స్ పేమెంట్లు కంపెనీలకు చేస్తున్నారు. పేమెంట్ చేసిన రెండు రోజులకు డిజిల్ ట్యాంక్ ను బంకులకు పంపిస్తున్నట్లు సమాచారం. పెట్రోల్ పంపులు డీజిల్ అందుబాటులో ఉందని తెలిస్తే వాహనదారుడు క్యాన్లతో క్యూ కడుతున్నారు. ఒకటి రెండు గంటల్లోనే స్టాక్ ముగిసిందని నిర్వాహకులు నో స్టాక్ బోర్డు పెడుతున్నారు. అధికారులు స్పందించి డీజిల్ పెట్రోల్ కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. పెట్రోల్, డీజిల్ కొరత లేదు : జెసిమదనపల్లె టౌన్ : జిల్లాలో డీజిల్, పెట్రోల్ సరఫరాలో ఎటువంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ స్పష్టం చేశారు. ఆదివారం మదనపల్లె కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఇంధన సరఫరా పరిస్థితిపై వివరించారు. జిల్లాలో డీజిల్, పెట్రోల్, హైస్పీడ్ పెట్రోల్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక అంతరాయాలు వచ్చినప్పటికీ అవి పూర్తిగా నియంత్రణలో ఉన్నాయని తెలిపారు.

# జెన్కోను ప్రయివేటీకరణ చేస్తే సహించం

ఫొటో : మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

ఎపి జెన్కో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ హెచ్చరిక



**ముత్తుకూరు :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థ దామోదరం సంజీవయ్య ఎపి జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ప్రయివేటీకరణ చేయాలని చూస్తే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఎపి జెన్కో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్య క్షులు స్వర్ణ రమణరావు హెచ్చరించారు. సోమవారం ప్రాజెక్టు గేటు వద్ద అనేక డిమాండ్ల పైన యూనియన్ ఆధ్వర్యంలో కొంతసేపు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఐదు థర్మల్ కేంద్రాలను ప్రయివేటీకరణ చేయాలని ఆలోచిస్తుందన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో జరిగే చలో విజయవాడ కార్యక్ర మాన్ని కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగస్తులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తదుపరి యూనియన్ ప్రధాన కార్యదర్శి గోడ భాస్కర్ మాట్లాడారు. ప్రాజెక్టు పరిధిలోని ఎహెచ్‌పి, జిహెచ్‌పి, ఈసిఎస్ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే మ్యాన్ పవర్‌గా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల క్రితం జరిగిన చర్చల్లో ఎపి జెన్కో ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు ఈ మేరకు హామీ ఇచ్చి ఉన్నారని హామీని నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకత అధికారులపై ఉందని ప్రధాన కార్యదర్శి సూచించారు. 62 రోజులు ఆందోళన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్టేజ్ -1లో పనిచేస్తున్న కార్మికులను క్యాజువల్ సిఎల్‌గా, అదేవిధంగా స్టేజ్ -2లో పనిచేస్తున్న 100 మంది కార్మికులకు ప్రభుత్వ జిఒ నెంబర్ 129 వర్తించే విధంగా ప్రాజెక్ట్ అధికారులు చర్య తీసుకోవాలని ఎపి జెన్కో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోడ కోరారు. ఎహెచ్‌పి, జిహెచ్‌పి, ఈసిఎస్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు నాలుగు సంవత్సరాలు పని కాలం పూర్తి చేసుకున్నారని వారందరికీ పర్మినెంట్ గేట్ పాసులు ఇవ్వాలని ఆయన ప్రాజెక్ట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని తెలియ జేశారు. 20వ తేదీన ఎపి జెన్కో ప్రాజెక్టుకు కమిటీ వస్తుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి తెలిపారు. కమిటీ వచ్చేలోగా పరిష్కారం కాకపోతే నాయకత్వం చర్చిస్తుందన్న విషయాన్ని అధికారులు తెలుసుకోవాలని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నక్క శాంప్రసాద్, కాంటాక్ట్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

గ్రంథాల యోద్యమ పితా మహులకు నివాళులర్పిస్తున్న దృశ్యం



**కావలి :**

సమాజంలో గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా విరాజిల్లు తు న్నాయని సామాజిక వేత్త ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. కావలి మండలం మాతినపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయోద్యమ పితామహులకు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నవరం హనుమాకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరచుగా గ్రంథాలయాలు సందర్శిస్తూ పుస్తకపఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంచుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు హనుమ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు యువత పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలంటే పుస్తక పఠనమే ఏకైక మార్గం అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రామచంద్ర, కృష్ణయ్య, సుచరిత, మల్లికార్జున రావు కలసి గ్రంథాలయోద్యమ పితామహులు గాడిచర్ల హరి సర్వోత్తమరావు, ఎస్.ఆర్. రంగనాథన్ తదితరులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com